ANDHRA JYOTI VIJAYAWADA Regd No. HV 137

ఉదయం

★ ★ ★ Telephones 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : వార్ల వెంకటేశ్వరరావు

123433

సంపుటి 17 సంచిక 13 | విజయవాడ జులై 13 1976 మంగళవారం | 6 పేజీలు 30 పైసలు

అర్చకునివద్ద ఆభరణాలు

బొంబాయి, జులై 12—సెంట్రల్ బొంబాయిలో ఒక అర్చకునికిచెందిన మూడు బ్యాంకి లాకర్లనుంచి దాదాపు రెండు లక్షల రూపాయల విలువచేసే ఆభరణాలను ఆదాయంపన్ను శాఖ అధికారులు నేడు స్వాధీనంచేసుకున్నారు. రెండు బ్యాంకి లాకర్లు అర్చకుని పేరుతోను, మరొకటి అతని కుమార్తె పేరుతోను వున్నాయి అతను ఆదాయం పన్ను చెల్లించడంలేదని అధికారులు చెప్పారు.

రాజమండ్రివద్ద ప్రత్యేకంగా ఎలక్ట్రికల్ సబ్-స్టేషన్ ఏర్పాటు

హైదరాబాద్ జులై 12— తూర్పుగోదావరి డెల్టా కాలువలకు నీరు వదిలే హెడ్ స్లూయిజ్‌వద్ద ప్రత్యేకంగా పంపుసెట్లను వెలకొల్పడానికి, పంపుసెట్లు ఏర్పాటు చేసుకోవాలని రైతులు కిరెంటు ఎంతైనా వాడుకోవడానికి వీలుగా రాజమండ్రివద్దఎలక్ట్రికల్ సబ్ స్టేషను నిర్మాణం నేటితో పూర్తి అయింది. గోదావరి ఆనకట్టకు వదిలే గండిని పూడ్చడానికి అవసరమైన విద్యుత్‌కు కొంత వుండలేదని బోర్డు చైర్మన్ శ్రీ రాజారావు ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది

విద్యుత్ రేట్లలో సబ్సిడీతోసహా గోదావరి డెల్టా రైతులకు పెక్కు రాయితీలు

వారంరోజులలో గండి పూడికపని పూర్తికాగలదని ముఖ్యమంత్రి ప్రకటన

గత ఎనిమిదవ తేదీన దవళేశ్వరం వద్ద గోదావరి ఆనకట్టకు గండి పడిన దృశ్యం

'ఎంత ఖర్చైనా వెనకాడేది లేదు'

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ జులై 12—విడుదల సమస్య ప్రస్తావనలేకుండా, ఎంత ఖర్చు అయినా సరే గోదావరి ఆనకట్ట గండిని పూడ్చి ఆయకట్టును రక్షించడానికే ప్రాధాన్యత నిస్తామని ముఖ్యమంత్రి స్పష్టపరిచారు.

గండి పూడికలో తమ ప్రయత్నానికి ప్రకృతి సహకారంకూడా వుండాలని ఆయన ప్రార్థించారు. అన్నిరకాల నిపుణులను సంప్రదించి, వారంరోజులవరకు పూడికపని పూర్తి అవుతుందని, ప్రకృతి కూడా ఈ ప్రయత్నానికి సహకరిస్తుందని అన్నారు

గండిని సకాలంలో పూడ్చకపోతే రాష్ట్రానికి ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లగలదని ముఖ్యమంత్రి భావించారు

కనుచూపు మేరలో ప్రాంతానికి తమ కర్యవ్య ప్రణాళికలో విశ్వాసాన్ని పునరుద్ధరించినవని ఆయన అన్నారు ఈనెల 20 వ తేదీ తర్వాత రాజమండ్రి వెళ్ళగలనని ఆయన తెలిపారు

అనే శ్రీ ప్రాంత సమావేశంనాడు గోదావరి గండిగురించి కానొక ప్రకటన చేయనున్నట్లు శ్రీ వెంగళరావు చెప్పారు ఈనెల 17 వ అసెంబ్లీ సమావేశం జరగనున్నది

నేడు ఉదయం పత్రికాగోష్ఠికి ముందు శ్రీ వెంగళరావు మంత్రులు వివిధ శాఖల కార్యదర్శులతో ఇష్టాగోష్ఠి సమావేశం జరిపి గండి పూడిక జరుగుతున్న తీరు ఇతర ఏర్పాటుల గురించి వివరించారు రాష్ట్రప్రభుత్వం తీసుకోవలసిన చర్యలను కూడా ఆయన వివరించారు.

గోదావరి డెల్టా రైతులకు విద్యుచ్ఛక్తి రేట్లలో 50 శాతం సబ్సిడీతో సహా పెక్కు రాయితీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాదు జులై 12—

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నేడిక్కడి పత్రికలవారికి తెలియజేస్తూ, గోదావరి డెల్టాలోని మురుగు కాల్వల నీరు సంపింగ్ చేసుకొనడానికి రైతులు అనుమతి పొందినవరకు లేదని అన్నారు.

రైతులు పంపుసెట్ ఏర్పాటుచేసుకుంటే విద్యుచ్ఛక్తి బోర్డు పాద్యమైతే కరెంటులైన్లు వేస్తుందని వ్యయంతో ఖర్చుతోసహా ఎటువంటి ఋణాలు మంజూరు చేయకు దానే విద్యుత్ సరఫరా చేస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు

గోదావరి డెల్టా ప్రాంతంలోని పిల్లర్ పాయింటు పంపుసెట్లకు కూడా విద్యుచ్ఛక్తి రేటు సబ్సిడీ రాయితీ లభిస్తుంది.

ప్రత్యేక కమిటీ నియామకం

గోదావరి బరాజ్ త్వరగా పూర్తి చేయడం కోసం అవసరమైన అన్ని కర్యలు తీసుకునే నిమిత్తం ప్రత్యేక కమిటిని ఏర్పాటుచేయనున్నట్లు శ్రీ వెంగళరావు చెప్పారు.

ఈ కమిటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు. రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు, ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్, సేద్యపు విద్యుచ్ఛక్తి శాఖ కార్యదర్శి, ఆర్థికశాఖ కార్యదర్శి, ప్రాజెక్టుల ఆర్థిక సలహాదారు ఛీఫ్ ఇంజనీరు ముఖ్యమంత్రి కార్యదర్శి కమిటి సభ్యులు

"ఏడు రోజులలో పనిపూర్తి"

124 ఏళ్ళ ప్రాచీనమైన దవళేశ్వరం ఆనకట్ట గండిని ఏడురోజులలోగా పూడ్చగలమని విశ్వాసాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

500 అడుగుల వెడల్పు, 80 అడుగుల లోతుగల ఈ గండి మరింత విస్తరించకుండా అన్ని చర్యలు తైకొనడం జరిగిందని విన్న పాయత్రానికి గండి పెద్దది అయ్యే అవకాశాలు విరివిగానే యని ఆయన చెప్పారు. శ్రీ వెంగళరావు నేటి ఉదయమే రాజమండ్రినుంచి ఇక్కడికు తిరిగి వచ్చారు.

ప్రతి రెండు గంటలకు 20 వ్యాగన్ లోడ్ల చొప్పున రాళ్ళను విశాఖపట్నం నుంచి రాజమండ్రి రప్పిస్తున్నామని గండి పూడిక పని యుద్ధ ప్రాతిపదికపై రాత్రిం బవళ్ళు సాగుతున్నదని శ్రీ వెంగళరావు తెలియజేశారు

దవళేశ్వరం ఆనకట్ట భాగం పూడిపు ఒక మైలని, గోదావరి ఆనకట్ట నాలుగు భాగాలలో ఇది పూడిపైనవని ముఖ్యమంత్రి అన్నారు.

1977 జూన్ వరకే గోదావరి ఆనకట్టలోని ఈ భాగంపై ఎట్టి పరిస్థితులలోను కొత్తబరాజ్ నిర్మాణం జరగాలని ఆయన అన్నారు

గండి పూడికకు చర్య తీసుకోవడంతో పాటు మూడు లక్షల ఎకరాలు సాగయ్యే తూర్పు డెల్టాకు తగినంత నీటి సరఫరా జరిగేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చూస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు

దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం ధవళేశ్వరానికి వేరేచోటనుంచి పెద్ద పంపు సెట్లకోసం సంప్రతించినదని. అవసరమైతే ఆ పంపు సెట్లను విమానాలలో తీసుకురావడం జరుగుతుందని శ్రీ వెంగళరావు వెల్లడించారు పంపింగ్‌ద్వారానాని నదీప్రవాహాన్ని కాలువలోకి మళ్ళించడంద్వారా కాని కనీసం రెండు వేల క్యూసెక్కుల నీటిని తూర్పు డెల్టాకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

మధ్య వర్షపు వేళలకు సంబంధించి సమస్య లేదని, నాటి అవసరాలలో కనీసం 70 శాతంవరకు పూరించగలమని ముఖ్యమంత్రి తెలిపారు

టరన్ ఎర్రతి అచ్చితమైన నిలుపుదల నీటిని వక్రమంగా ఉపయోగించడంద్వారా నీటి సరఫరా క్రమబద్ధం చేయగలమన్నారు.

వర్షపు వేళలకు కృష్ణానుంచి 200 క్యూసెక్కుల చొప్పున నీటిని మళ్ళిస్తున్నామని, పొదుపుచేస్తే నీటిని ఇంకా పెంచగలమని చెప్పారు

రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధ్యుత్తులు వైకొనడానికి అధికారం పొందిన రెవిన్యూబోర్డు ప్రథమ సభ్యుడు నీటి పూర్తయ్యే తనకు అక్కడే వుంటానని శ్రీ వెంగళరావు తెలిపారు.

అను కూడా ఈ నెల 20తర్వాత తిరిగి అక్కడికు వెడతానని శ్రీ వెంగళరావు చెప్పారు

అధికారుల బృందం మరుక్షణం అక్కడికు వెళ్ళవలదని మంత్రులను అక్కడికి వెళ్ళవలదని సూచించినట్టు ఆయన చెప్పారు.

పర్కాస్‌లలో వన్యమృగాల వినియోగం రద్దుకు విజ్ఞప్తి

హైదరాబాద్ జులై 12— మృగాలపట్ల క్రూరమైన ప్రవర్తనకు స్వస్తి పలికి, వాటిని తమ స్వార్థ ప్రయోజనాలకు వినియోగించకుండా ఆపివేయడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి మరొక విజ్ఞప్తి అందింది. ఈ విజ్ఞప్తిని మృగ సంక్షేమ సంస్థ చైర్మన్ శ్రీమతి లక్ష్మీబాయి ఇందిరా ఇక్కడి పత్రికలవారికి తెలిపారు.

ఆమె తన ప్రసంగం కొనసాగిస్తూ, ఆ సూచనను ఎత్తివేయవలసిందని విన్నవించారు. తెల్లార్క్ దిగుమతుల్లో మృగాలను ఉపయోగించడాన్ని ఇప్పటికే నిషేధించారని చెప్పారు.

ఆమె తన ప్రసంగం కొనసాగిస్తూ, ఆ సూచనను ఎత్తివేయవలసిందని విన్నవించారు. తెల్లార్క్ దిగుమతుల్లో మృగాలను ఉపయోగించడాన్ని ఇప్పటికే నిషేధించారని చెప్పారు.

మృగాలపట్ల దయగా ప్రవర్తించే విధానం మారవలసి వుందని, తెల్లవారు మృగాలను ఎత్తివేయడం, తమ మందిరాలకు ప్రదర్శనకు తరలించడం, ఇక్కడ నృత్యకళలకు వినియోగించడం ఇకనైనా మానివేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్టు శ్రీమతి లక్ష్మీబాయి తెలిప

ఆంధ్రజ్యోతి

"తమసోమాజ్యోతిర్గమయ"

శోచనీయం

విద్యను సార్వజనీనం చేయడం, మొత్తం సమాజాన్ని విద్యావంతం చేయడం మన జాతీయ లక్ష్యంలో ఒకటి. కాని దీనికి మన మింకా చాలాదూరంలో వున్నాము.

ఇరవై ఏళ్ళ క్రిందటికంటె, పదేళ్ళ నాటికంటె పాఠశాలలలో చదువుకునేవారి సంఖ్య ఎక్కువైనమాట నిజమే. కాని, ఇదే సమయంలో వారిలో హెచ్చుమంది మధ్యలోనే చదువుకు స్వస్తి చెబుతున్న మాట కూడా నిజం.

ప్రాథమిక పాఠశాలలలో చేరిన తర్వాత నాలుగైదేళ్ళలోనే చదువు మానివేస్తున్న పిల్లల శాతం అరవైకిపైగా వున్నదని విడుదు ఈ విషయమై సర్వే జరిపిన ఒక కేంద్ర సంస్థ వెల్లడించింది. ఒకటవ తరగతిలో చేరినవారిలో నూటికి 50 మంది కూడా అయిదవతరగతి వరకు చేరడంలేదు. బాలికలలో ఈ శాతం 30 మాత్రమేనట. ఇక, ఎనిమిదవ తరగతి వరకు చదువు సాగించే బాలబాలికల శాతం 24 కు మించదు.

ఇది ఎంతైనా శోచనీయస్థితి. విద్యపై జాతీయ స్థాయిలో కొన్ని వేల కోట్ల ధనాన్ని వెచ్చిస్తున్నాము. కాని, మధ్యలోనే విద్యావ్యాసంగాన్ని విరమించేవారివల్ల ఈ ధనంలో చాలాభాగం వృథా అయిపోతున్నది.

మొన్న మద్రాసులో కేంద్ర విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్‌హసన్ ఒక సభలో ప్రసంగిస్తూ మరొక శోచనీయ విషయం వెల్లడించారు. చదువుకు ప్రాథమిక దశలోనే స్వస్తి చెబుతున్నవారిలో ఎక్కువ శాతం షెడ్యూల్డు కులాలకు, తెగలకు, ఇతర దుర్బల వర్గాలకు చెందిన వారేనట.

ఇది ఎందువల్ల? ఒకనాటి ఎషయం వేరు. అగ్రవర్ణాలవారు తక్కువ కులాలనబడే వారిని అణచిపుంచడానికి అనువుగా చదువులకు దూరంగా పుంచారు. ఇప్పుడు పరిస్థితి మారింది. అన్ని వర్గాలకు చదువు సంధ్యలకు సమానావకాశాలు లభిస్తున్నాయి వెనుకబడిన వర్గాలలో విద్యాదాహం ఎక్కువైంది. వారిలో ఎలువురు పెద్ద చదువులు చదువుకొని అగ్రవర్ణాల వారితో సమానంగా ప్రతిభావిశేషాలను ప్రదర్శిస్తున్నారు అయినా, వారిలో అధికశాతం తమకు లభిస్తున్న విద్యావకాశాలను వినియోగించుకోవలసినంతగా వినియోగించుకొనని మాట కూడా నిజం.

నిరుడు సర్వే జరిపిన కేంద్ర సంస్థ ఇందుకు ఆర్థిక, సాంఘిక కారణాలున్నాయని, ప్రాథమిక దశలోనే చదువు మానివేస్తున్న వారిలో నూటికి 65 మంది ఆర్థిక కారణాల వల్లనే అలా చేస్తున్నారని పేర్కొన్నది. ఇదే నిజమైతే ఇది తక్కినవారికంటె వెనుకబడిన వర్గాలవారికే ఎక్కువగా వర్తిస్తుంది.

మొదటిమంచి విద్యవున్న కులాలలో, కుటుంబాలలోవలె కాక, అనుపూర్వికంగా చదువుకు దూరమైన కులాలలో చదువవట్ల, దాని ప్రమోజనంపట్ల ఇంకా గురి కలగ లేదనే అనుకోవాలి. ఏవో నాలుగు ముక్కలు వేర్చుకుంటే, కూడికలు, తీసివేతలు చేతనైతే చాలదా అన్న మనస్తత్వం వదలక పోవడం, ఆ తర్వాత తమవలె వ్యవసాయంలోనో, కూలినాలి పనిలోనో ప్రవేశపెడితే కుటుంబానికి చేయూతగా వుంటుందనే ధోరణి కొనసాగడం ఇందుకు ముఖ్య కారణంగా తోస్తుంది.

నిజానికి చదువులు, పై చదువులు ఎక్కువ అవసరమైంది ఈ వర్గాలలోనే. విద్యకు నోచుకోవకపోవడమే వారి వెనుకబడినతనానికి కారణం. విద్య లేకుండా బాహ్య స్థితిగతులను అభివృద్ధి చేయడానికిచేసే ప్రయత్నాలన్నీ వ్యర్థం కాకతప్పదు. మద్రాసు సభలో శ్రీ నూరుల్ హసన్ సూచించినట్టు, వెనుకబడిన వర్గాలలో విద్యను ప్రోత్సహించడానికి అన్ని విధాలుగా తీవ్ర కృషి జరగాలి.

✻ నిత్యసత్యాలు ✻

వివాహం, విచిత్రమైన వ్యవస్థ, దానిలో వున్నవారు బయటపడాలని చూస్తారు. బయట వున్నవారు లోపలి రావాలని చూస్తారు.

—ఎమర్సన్

సంక్షిప్తవార్తలు

పీకింగ్‌లో చూటే అంత్యక్రియలు

పీకింగ్, జులై 12— చైనా రెడ్‌ఆర్మీ పితామహులైన చూటేకు నిన్న దేశ ప్రజలు తమ తుది శ్రద్ధాంజలి సమర్పించారు. ఆయన భౌతిక అవశేషాలను విప్లవకారుల స్మశానంలో అనసంచేశారు. అంతకు ముందు గ్రేట్ హాల్‌లో జరిగిన ఆయన సంస్మరణ సభలో పార్టీ నాయకులతో సహా అయిదు వేలమంది ప్రజలు పాల్గొన్నారు. తొంభైవ ఏట క్రిందటి మంగళవారం నాడు మరణించిన మాజీ జనరల్‌కు ఆత్మతర్పణ కావించారు.

హోచిమిన్ నగరంగా సైగాన్‌కు నామకరణం

హాంకాంగ్, జులై 12— సైగాన్‌కు హోచిమిన్ నగరంగా నామకరణంచేసిన సందర్భంలో అధికారయుతంగా "స్వాతంత్ర్య భవనం" ముందు జరిగిన ఉత్సవంలో 30 వేల మందిపైగా సైగాన్ ప్రజలు పాల్గొన్నట్టు వియత్నాం వార్తాసంస్థ వెల్లడించింది.

ఆసియన్ ప్రదర్శకులతో లండన్ పోలీసుల సంఘర్షణ

లండన్ జులై 12— నిన్న మధ్య లండన్ ప్రాంతంలో వర్ణ విచక్షణకు వ్యతిరేకంగా ప్రదర్శన జరిపిన వెస్ట్ ఇండియన్ ఆసియన్ వలసదారులతో పోలీసులు సంఘర్షణకు దిగినట్టు ఒక పోలీసు ఉద్యోగితోసహా డజను మంది గాయపడినట్టు తెలియవచ్చింది.

ఇరాక్‌లో బాంబు ప్రేలుడు: బాత్‌పార్టీ కార్యకర్త మృతి

డమాస్కస్ జులై 12— ఇరాక్‌లో మితవాదులు మొన్న బాంబు విసిరిన పరిణామంగా జరిగిన ప్రేలుడులో గాయపడిన సిరియాలోని బాత్‌పార్టీ సంయుక్త అధ్యక్షులు శ్రీ ఎల్. అజ్జీ మృతి చెందట్టు సిరియన్ వార్తా సంస్థ ప్రకటించింది.

వియత్నాంతో సంబంధాలు: ఫిలిప్పీన్స్ ఆసక్తి

మనిలా జులై 12— ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ శ్రీ ఫెర్డినాండ్ మార్కాస్ నిన్న హనోయ్‌నుంచి వచ్చిన ఒక ప్రతినిధి వర్గంతో మాట్లాడుతూ వియత్నామ్‌తో పరిపూర్ణ స్థాయిలో దౌత్యసంబంధాలు ఏర్పాటుచేసుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.

కాటన్ పెట్టిన దీపం: ధవళేశ్వరం ఆనకట్ట

[1970 ఏప్రిల్ 11 వ తేదీనాటి "ఆంధ్రజ్యోతి" సంపాదకీయం]

ప్రధాని నెహ్రూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు శంకుస్థాపన చేయడానికి వచ్చినప్పుడు ఒక రైతు ఆయనతో "ఇది మీరు పెట్టిన దీపమే" అన్నాడు

నాగార్జునసాగర్ నెహ్రూ పెట్టిన దీపం కాగా, గోదావరి ఆనకట్ట అంతకు మారే శతాబ్దం ముందు సర్ ఆర్థర్ కాటన్ పెట్టిన దీపం అది కాటన్ దక్షిణ భారతంలో పెట్టిన పెక్కు దీపాలలో ఒకటి

కాటన్ ఆనాడు పెట్టిన దీపం మొత్తం తెలుగు దేశానికి వెలుగు నిచ్చింది. మొత్తం దేశానికే అన్నదానం చేసింది. దివిసీమ గంగను భగీరథుడు భువికి తీసుకువచ్చిన పురాణగాథ నిజమో కాదోగాని వృథాగా సముద్రం పాలవుతున్న గోదావరీ పావన జలాలను లక్షలాది ఎకరాల నందనవనాలను మళ్ళించిన అనవరతగీరథుడు మాత్రం సర్ ఆర్థర్ కాటన్.

ఈ నాడు అతి భాగ్యవంతమైన గోదావరి డెల్టా ఒకప్పుడు కరువు కాటకాలకు నిలయమై వుండేదంటే ఇప్పటి వారికి ఆశ్చర్యం కలగవచ్చు. అప్పుడు 1845కు ముందు (అప్పటిలో దాన్ని రాజమండ్రి జిల్లా అనేవారు) ఆ పాంతం మద్రాసు ప్రెసిడెన్సీలోకెల్లా వెనుకబడిన ప్రాంతాలలో ఒకటిగా వుండేది అంతే కాదు పరమగా పూర్ణ జీవనంకు గురి అయ్యేది దాని జన సంఖ్య ఏటేటికి తగ్గిపోతుండేది దాని నుంచి వచ్చే రెవిన్యూ కూడా ఏటేటికి తగ్గిపోతూ వుండే

బ్రహ్మాండమైన గోదావరీనది ప్రవహిస్తున్న ఆ ప్రాంతం అంత దుస్థితిలో ఎందుకు పోయిందు అనాటి బ్రిటిష్ ప్రభుత్వానికే ఎంతో బాధ కలిగించింది ఆ దుస్థితినుంచి ఆ ప్రాంతాన్ని ఉద్ధరించడానికి మార్గాలను అధ్యయనిస్తుంటగా సర్ ఆర్థర్ కాటన్‌కు గోదావరి ఆనకట్ట నిర్మించడం ఒక్కటే శరణ్యమని భావం కలిగింది 1844 లో కలిగిన ఈ భావం మరి రెండేళ్ళకు క్రియారూపం ధరించింది.

గోదావరి నదిపై ఆనకట్ట నిర్మాణం 1846లో ధవళేశ్వరం వద్ద ప్రారంభమైంది 1852 నాటికి సమాప్తమైంది దానికి మొదట వేసిన వ్యయం అంచనా మాత్రమే 4 75 000 రూపాయలు. చివరకు అది నిర్మాణం పూర్తి అయ్యేసరికి 1 84 000 రూపాయలకు దీకిందుకోండి ఏమైనా ఈ మొత్తంతో ఆనాడు ఒక మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు కూడా రాదు అనాడు రూపాయి విలువ అంతటిది. ఆనాడు హూలి రేట్లు కూడా అంత చౌక

నిర్మాణ వ్యయం కేవలం సర్ ఆర్థర్ కాటన్ అనాడు నిర్మించిన గోదావరి ఆనకట్ట బ్రిటిష్ ఇండియాలోనే ఇంజనీరింగ్ నైపుణ్యానికి అత్యుత్కృష్టమైన దిన్నంగా వేనోళ్ళ ప్రశంసలు పొందింది దానికి ఎవరూ ప్రత్యేకించి యోగ్యతాపత్రాలు ఇవ్వవలసిన అవసరం లేదు. 185 లో పూర్తి అయిన ఆ నిర్మాణం నూరేళ్ళకు పైగా ఇటీవలి వరకు చెక్కు చెదరకుండా నిలిచివుండడమే దానికి తిరుగులేని యోగ్యతాపత్రం. వస్తుందు లక్షిత ఎకరాలకు జలదానం చేయడమేకాక పీటి మార్గాలు రవాణాకు ఎంతో అవకాశం కల్పించడమే దాని అపరిమిత యోగ్యతాపత్రం

1846 లో రాజమండ్రిజిల్లా జనసంఖ్య 5 61 041 వుండేది. 1891 నాటికి అది 20 78,182 కు పెరిగింది. 1844 లో రాజమండ్రిజిల్లానుంచి లభించే అన్నరకాల రెవిన్యూ 1 25 841 రూపాయలు వుండేది 1898 నాటికి ఒక్క ల్యాండ్ రెవిన్యూ మాత్రమే 60,19 224 రూపాయలకు పెరిగింది ఇంతకంటె సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ఆనకట్టకు వేరే యోగ్యతాపత్రం ఏమి కావాలి.

అయితే వృష్టిలో దేనికి శాశ్వతత్వం లేదు; మానవుడు నిర్మించినదానికి అసలే లేదు. నూరేళ్ళవరకు చెక్కు చెదరకుండా నిలిచిన ఆనకట్ట ఒక్కొక్క సంవత్సరం గడుస్తున్నకొద్దీ ఎగుళ్ళుదూసడం మొదలు పెట్టింది నీటిమట్టంకి అసాధారణ మార్పు అర్థచేయవలసి వస్తున్నది. మరమ్మతులు చేసినా ఎంతోకాలం అది నిలవలేదు గా కనిపించలేదు

ఆనకట్టకు ప్రమాదం సంభవిస్తే రెండు గోదావరి జిల్లాలకేకాదు రాష్ట్రానికి దేశానికి తీరని నష్టం వాటిల్లుతుంది 1965 లో కేంద్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల బృందం ఆనకట్టకు ఎగువన బరాజ్ నిర్మించాలని సూచించింది ఆ సూచన జరిగిన అయిదేళ్ళకు దాంకి కంటు స్థానిక తరుగుతున్నది. ఇంజనీరింగ్ శాస్త్రం ఇంతగా అభివృద్ధిచెంది ఎరాయి ప్రభుత్వ కాలంలోనే కాటన్ నిర్మించి అందించి రెండేళ్ళలోపునే ఆనకట్ట నిర్మాణం ప్రారంభంకాగా ఇప్పుడు మన ప్రభుత్వానికి అయిదేళ్ళ పట్టింది

ఎన్నో నిష్ణాతులు ఎన్నో అవాంతరాలు దాటి కాటన్ ఆనకట్టను ఆరేళ్ళలో పూర్తి చేయించాడు ఇప్పుడు బరాజ్‌కు ఏడేళ్ళు పట్టనున్నది. అప్పుడు ఆనకట్టకు పదిహేను లక్షల రూపాయల ఖర్చు మాత్రమే అయ్యింది కాగా ఇప్పుడు బరాజ్‌కు 6 కోట్ల 60 లక్షల రూపాయలు కావున్నది

అప్పు ఎంత అయితేనేమి బరాజ్‌పని ఇంజనీరింగ్‌కి కలిగివున్న ప్రయోజనంతో పోల్చితే అదొక లెక్కలోనిది కాదు ఆనకట్టకింద ఎనిమిదివందల లక్షల టన్నుల నీళ్ళు ఇంకా ఎన్నో ఎకరాలు నందనవనాలు ఈ ఉత్పత్తికి కలిగిస్తుంటే కల్పించడమేకాక, గోదావరి బ్యారేజ్ దాన్ని మరింతగా పెంచనున్నది

నిర్మాణం పూర్తయిపోయి ఏడేళ్ళు నిండుతుండగ ఇప్పటి అంచనా మరి నాగార్జున సాగర్ నిలకాకుండా ఇది ఆనకట్టను నాటికి పూర్తికాగలదని ఆశించవచ్చునా? దవ లోనివి అదలి ఇదని, సాకులు చెప్పకుండా ప్రభుత్వం ఈ నిర్మాణాన్ని నిరాటంకంగా కొనసాగిస్తుందని ఆశించవచ్చునా?

ఆహారరంగంలో మనం సాధించిన అద్భుతమైన అభివృద్ధి

వర్తమాన దేశాలకు ప్రపంచ ఆహార నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని 1975 నవంబర్‌లో ఇండియా ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సూచించారు వ్యవసాయాభివృద్ధి కూటమిని స్థాపించాలని ఒక అంతర్జాతీయ సదస్సులో వాగ్దానాన్ని 60 దేశాలు నిర్మించుకుంటాయి 12 పంచల కోట్ల డాలర్ల పెట్టుబడితో దాన్ని ఏర్పాటు చేయాలని అని నిర్మించుకుంటాయి నిధులకి రాయితీలను కొంచెం నేపు అవల పెట్టినట్లయితే ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ఆకలిని పారిపోవాలని ఆహార సమస్యను ఎదుర్కొనడం సాధ్యం కాగలదు ఇటీవలి కాలంలో వర్తమాన దేశాలు ఆహారరంగంలో స్వయం పోషకత్వాన్ని సాధించడానికి కృషి చేస్తున్నాయి ఇతర దేశాలపై ఆధారపడకుండా తమకు కావలసిన ఈ ఎరిణామాన్ని సాధించవలెనని అని కృషి చేస్తున్నాయి.

ఉదాహరణకు ఈ ఏడాది భారత దేశం 12 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను సంపాదించింది. ఇంత మొత్తంలో ఆహార ధాన్యాలను సంపాదించడం ఇది వరకు ఎప్పుడూ జరగలేదు 1971లో ఇండియాలో సంపాదించిన ఆహార ధాన్యాలు ఎది కోట్ల 88 లక్షల టన్నుల మాత్రమే

ఇదివరకు ఇండియా ప్రతి సంవత్సరం అయిదు లక్షల టన్నులకంటె హెచ్చుగానే ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకునేది ఇందువల్ల ఎంతో కష్టపడి సంపాదించిన విదేశీ మారక ద్రవ్యాన్ని ఉద్వుపెట్టి వలసి వచ్చేది.

ఇటీవల మన దేశంలో ఇరిగేషన్ సంవత్సరానికి 80 శాతం పెరుగుతూ వచ్చింది మన ఆహారధాన్యాల అదికోత్పత్తిపై దీని ప్రభావం ఇటీవల ఇ.పేన "జీరో" స్థాయికంటె తగ్గిపోయి ఇదివరకు తగ్గుతూ ఆహారధాన్యాల దిగుబడి 15శాతం తగ్గాయి జరిగే రాని సందర్భాలు చాలా సంతృప్తికరంగా వున్నాయి అలాగే వాణిజ్య పంటల విషయం కూడా చాలా ప్రోత్సాహకరంగా వున్నది.

ఇటీవలివరకు ఇండియా విదేశాల నుండి ఎత్తనిదిగుమతి చేసుకునేది కాని ఇటీవల ముడిఎత్తి విషయంలో భారత దేశం స్వయంపోషకంగానే వున్నది అంతే కాదు విదేశాలకు ఎగుమతి చేసే పరిస్థితిలో దేశం వున్నది మన జనాభా పెరుగుదలలో పోల్చినా ఆహార రంగములో సుమారు సాధించిన అదికోత్పత్తి ప్రశంసనీయంగా వున్నది జనాభా 15 శాతం దాన్నుంచి పెరుగుతూ వుంటే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆహార రంగంలో అభివృద్ధిరేటు 250 శాతం హామీదాయి

—శ్రీ ఆర్ ఎస్ పాండే, ఎమ్ పి

అదీ-ఇదీ

మానసిక వ్యాధులపై పరిశోధన

మానసిక వ్యాధులపై ఒక కొత్త పరిశోధనం వెలువడింది కుటుంబాలు సమిష్టిగా వున్నప్పటికంటె విడివిడిగా అధికతమైన సంకోర్తి వాతావరణంలో జీవిస్తున్నప్పుడు ఈ వ్యాధులకు ఎక్కువగా లోనౌతున్నవని అది నిరూపిస్తున్నది

లండన్‌లోని కింగ్స్‌వుడ్ మెడికల్ కాలేజీలో డాక్టర్ బి బి సేథి మానసిక శాస్త్రవేత్తయుడుగా వున్నారు మానసిక వ్యాధులను నయం చేయడంలో ఈయన గొప్ప ఎవిజుడు ఈయన తన సహచరుడయిన డాక్టర్ ఆర్ పి అహజాతో కలిసి ఇటీవల కొన్ని పరిశోధనలు జరిపారు ఏకకుటుంబంలోనయినా సమిష్టిగా వున్నప్పటికంటె విడిగా జీవిస్తున్నప్పుడు మానసిక రుగ్మతలకు గురి కావడానికి హెచ్చుగా ఆస్కారం వున్నదని వారు కనుగొన్నారు

మానసిక వ్యాధులపై వారు ఒక పరిశోధన వ్యాసాన్ని సమర్పించారు. ఇటీవల పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ మానసిక వ్యాధుల చికిత్సా నిపుణుల సమావేశంలో దాన్ని చదివి వినిపించారు సహజంలోని కొన్ని కుటుంబాలు సాధారణ శాంతుక జీవనంనుంచి వేరుపడిపోయి ఏకాకిగా జీవిస్తూ వుండి వచ్చు అట్టి కుటుంబాలు తరచుగా మానసిక వ్యాధులకు లోనవుతాయి. ఇదే విధంగా సంసార జీవితంలో కొత్తగా ప్రవేశించిన దంపతులు తలకు మించిన భారములో. మితిమీరిన బాధ్యతలతో కృంగి, కృశించిపోతూ తలిదండ్రులతో ఎట్టి సంబంధాలు లేకుండా వున్నప్పుడుకూడా తీవ్ర మనస్తాపానికి, పైరాగ్యానికి గురి అవుతారు. అలాంటి వారిలోకూడా మానసిక వ్యాధులు హెచ్చుగా వున్నట్టు కనుగొన్నారు. ఈ ఇద్దరు మానసిక శాస్త్రనిపుణులు వ్యక్తం చేసిన దృక్పథాభిప్రాయం ఇదే

కుటుంబాలు పెద్దవిగా వున్నప్పుడు సమస్యలు ఏవీ వుండవనడం వారి ఉద్దేశం కాదు. కాని అవి కొంతవరకు కలిసివుంటే ఉత్సాహకరంగా వుండి నైరాశ్యంనుంచి మనస్తాపం నుంచి విముక్తిపొందడానికి వీలవుతుందిగదని వారు సూచించారు.

దక్షిణాది యువకునికి డాక్టర్ల అవార్డు

దక్షిణాది యువకుడు శ్రీ పి. ఆర్ ఇందిరీ చేసిన అసమానత్యాగం వైద్య ప్రపంచాన్ని ఆశ్చర్యచకితం చేసింది ఈ యువకుడు మృత్యుముఖంలో వున్న అయిదు పిల్లల తల్లి శ్రీమతి సంగీతా ఎగునిహ్ ప్రాణాన్ని కాపాడడానికి తన మూత్రపిండాన్ని పండిఘరీలోని ఉన్నత వైద్యశాస్త్ర సంస్థకు దానం చేశాడు ఈయనకు డాక్టర్ల జాతీయ సదస్సు 1 000 రూపాయలను బహుమతిగా ఇవ్వడానికి నిశ్చయించినట్టు ప్రకటించింది

ఈ యువకుడు మానవ ధైర్యాన్ని మానవతాదృష్టిని ఆత్మత్యాగాన్ని వైద్యుల నైపుణ్యాలను పొందినవని ఇందుకు చిహ్నంగా ఆయనకు పురస్కారం జరపడానికికూడా డాక్టర్ల జాతీయ సదస్సు నిశ్చయించింది అని రిపోర్టు వార్తాపత్రికల డాక్టర్ రోనస్ లాల్ న్యాయిస్లో ఒక ప్రకటన తెలిపాడు

తమ సంస్థ సభ్యులొకరు చండీఘడ్ వెళ్ళి శ్రీ ఇందర్‌ను కలిసి రావలసిందిగా స్వయంగా ఆహ్వానించదగలరని డాక్టర్ రోషన్‌లాల్ చెప్పారు

చండీఘరీలోని వైద్య సంస్థకుతన మూత్రపిండాన్ని దానం చేసిన తర్వాత త్రిమేజా కోలుకుంటున్న శ్రీ పి ఆర్. ఇందర్ తన త్యాగానికి నిజమైన మైనదని మరొకసారి నిరూపించాడు రిస్లీలోని డాక్టర్ల జాతీయ సదస్సు తనకు బహుమతిగా ప్రకటించిన 1001 రూపాయలను ప్రధాని సహాయ నిధికి కానుకగా ఇవ్వగలనని ఆయన తెలియజేశాడు

దేశంలో ఉన్నతవిద్య అభ్యసించేవారి సంఖ్య పెరగాలి

ఉజ్జయిని జులై 12— ఉన్నత విద్యను అభ్యసించడానికి విద్యార్థుల రిజిస్ట్రేషన్ సంఖ్య ఇటీవలి సంవత్సరాలలో ఎనిమిది రెట్లు పెరిగిందని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ సతీష్‌చంద్ర ఖన్నా ఇక్కడ తెలియజేశారు

దేశంలో మొత్తం కొమ్మిదికోట్ల మంది విద్యార్థులు వారిలో 34 లక్షలమంది ఉన్నతవిద్య అభ్యసించేవారున్నారని ఆయన పేర్కొన్నారు

ప్రముఖ వాతావరణ శాస్త్రవేత్త శ్రీ యశోవీర్ అధికారి హిందీ రచయిత శ్రీ గజేంద్ర మిశ్రా శ్రీమతి ఇందిరా మొదలైనవారికి గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేయడానికి ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ ప్రొఫెసర్ సతీష్ ఈ విషయాలు వెల్లడించారు

ఈనెల 15 నుంచి సినీనటుడు శ్రీ శివాజీ గణేశన్ పాదయాత్ర

కుంభకోణం జులై 12 — ఇటీవలి అంశాల ఆర్థిక కార్యక్రమం గురించి ప్రజలకు వివరించేందుకు నిమిత్తం కీ శి శివాజీ కె కామరాజ్ 74 వ జన్మదినోత్సవమైన ఈనెల 15 వ తేదీ నుంచి అన్ని జిల్లాలలో పాదయాత్ర ప్రారంభిస్తానని ప్రముఖ సినీ నటుడు తమిళనాడు కాంగ్రెస్ కార్యవర్గంలో సభ్యుడు శ్రీ శివాజీ గణేశన్ నిన్న ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రకటించారు తన పాదయాత్ర వచ్చేనెల 15 నుండి రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలలోను జరుగుతుందనుకుంటానని ఆయన చెప్పారు. ఈ ఎన్నికలలోను జరిపిన పార్టీ ఏకాకాలను ఎగురవేశారు

కేరళలో ప్రతిపక్షం తీసికొన్న తప్పుల వలితంగా నారా విషయంలో వాంగ్మూలాన్ని దాదాపు 15 శాతం మంది అరెస్టుదం జరిగినట్టు తిరువనంతపురం వార్త

జనవాక్యం

శ్రీకాళహస్తి- తిరుపతి బస్సు సర్వీసు

రాయలసీమలో బస్సుల జాతీయకరణ పిదప ఆర్ టి సి బస్సుల రీ కాలంలో ప్రయాణం చేయడం లేదు బస్సుస్టాండ్‌లో ప్రయాణీకులు అకారణంగా నేలపై వుండడం జరిగింది

శ్రీకాళహస్తి తిరుపతి మధ్య లోగడ ఎది ప్రయివేటు బస్సు కంపెనీల వారు 110 ట్రిప్పులను నడిపేవారు మొదటి బస్సు ఇక్కడి నుంచి వాడాగు ఎంటలకే బయలుదేరేది అని వేలాదిమంది బెంగుళూరు వెళ్ళే ప్రయాణీకులకు తిరుపతిలో కనెక్షన్ ఇచ్చేది ప్రస్తుతం ఇక్కడినుంచి ఉదయం 6-30 గంటలకు మొదటి బస్సు ప్రారంభమవుతున్నది

ప్రయాణీకులకు బస్సుల రాకపోకల వేళలను తెలుపడానికి ఇక్కడ బోర్డులేవీ లేదు

ఏది ఏమైనప్పటికీ, యాత్రికుడు మైనప్పటికీ సమాధానాన్ని తెలుపడానికి ఒక్క గుమాస్తాను కూడా నియమించకపోవడం విచిత్రం

బస్సులలో ప్రయాణీకులపట్ల కండక్టరు వ్యవహరించే పద్ధతి బాగుగా లేదు

గ్రామాలలో రోడ్డు ప్రక్కన నిలచి బస్సును ఆపమని చేయి చూపించినా కూడా స్టాపింగు బస్సులను నయితం నిలపకపోవడం గర్హించదగిన విషయం

రాత్రిపూట నిలచే బస్సులను ఉదయం బయలుదేరేటప్పుడు శుభ్రంగా వుండడం లేదు

ఉన్నతాధికారులు ఈ విషయమై తగు తక్షణ చర్యలను గైకొని బస్సు ప్రయాణీకులకు ఇతోధికంగా సౌకర్యాలను కల్పించగలరని ఆశిస్తున్నాను.

సి ఈశ్వరయ్య శెట్టి
బస్సులిస్టు, శ్రీకాళహస్తి చిత్తూరు జిల్లా

బస్సులో దేవుళ్ళ ఫొటోలు

మొన్న విజయవాడ నుంచి విశాఖపట్నానికి ఆర్ టి సి బస్సు ఎ పి.జడ్ 7681లో ప్రయాణంచేశాను అందులో వెనుకవైపు స్వామి అనే పేరు గల బొమ్మలను తగిలించి వుంచారు

ప్రయాణికులు సర్వీసు బస్సులో ఒక మతానికి సంబంధించిన దేవుళ్ళ ఫొటోలను ప్రదర్శించడం ఇదివరకు లౌకిక రాజ్యాంగ విధానానికి ఇది విరుద్ధం కాదా?

ప్రయాణీకులు అందరు ఎక్కడ సమస్తులు కాదు

అదికారులు ఈ విషయమై హేతుబద్ధంగా ఆలోచించి బస్సులలో దేవుళ్ళ ఫొటోలు లేకుండా చూడవలసిందిగా కోరుతున్నాను

సంగు వెంకటేశ్వర్లు
ఇతిలేడు బస్సుల జిల్లా

ఉచితంగా వివాహాలు

ఎన్నికల కాలం రిస్టీకులలో ఆదికిద్దలకు వివాహాలను ఉచితంగా ఏర్పాటు చేయాలని పోటీ పడుతుంది అంతకాదు తమ పరిధిలోని ఆలయాలలోనే ఎన్నో కుటుంబాలు అప్పులపాలై తీరని కష్టాలకు చెల్లు చెప్పలేక పోయాయి

ఆదికులకు కలిగించే నష్టం కలుగకుండా 1972 లో ఇక్కడి అప్పు చెల్లించి సామూహిక వివాహ సంస్థను నెలకొల్పి ఉచితంగా వివాహాలను జరిపిస్తున్నాము.

1973 లో ఆరు 1974 లో కొమ్మిది 1975 లో ఎనిమిది. వివాహాలను జరిపించాము మరల వచ్చే నెల అయిదవ తేదీన ఉచితంగా సామూహిక వివాహాలను జరపడానికి నిశ్చయించాము

ఆర్థికవెత్తలు ఏ ప్రాంతం వారైనా ఈ సామూహిక వివాహాలను నిశ్చయించుకొని ఎక్కడంరోజులు ముందుగా మాకు తెలియచేస్తే ఏ విధమైన కష్టనష్టాలు చెల్లించకుండా వివాహం లేకనే మేము వివాహాలు జరుపగలం ఈ సంస్థ సేవలను వినియోగించుకోవలసిందిగా కోరుతున్నాము కోరిన వారికి ఉచితంగా దరఖాస్తుఫారాలను పంపగలం

—పగిలా సుబ్బారావు
కార్యదర్శి ఆర్యవైశ్య సామూహిక వివాహసంస్థ, రాయచోటి. కడపజిల్లా

శ్రీమతి

—బాలి

1976 జులై 13 మంగళవారం | 1976 జులై 14 బుధవారం

శ్రీ పంచాంగం పంచాంగం శ్రీ పంచాంగం పంచాంగం
అపరాధ బహుళ విదియ. అపరాధ బహుళ తదియ పూర్వ 4-39 శ్రావణం. రాత్రి 7-34 ఫల్గుణ రాత్రి 8-28 వర్జ్యం: రాత్రి 11-52 నుండి రాత్రి 4-36 నుండి 1 31 వరకు 5-48 వరకు

చిత్రసీమ

కన్నుల పండువ కమనీయ వర్ణకావ్యం "సీతాకల్యాణం"

ఆనందమ్ ఆర్ట్స్ మూవీస్ కింద శ్రీ బాపు దర్శకత్వంలో తయారైన "సీతాకల్యాణం" జులై 16 వ తేదీన విడుదల కానున్నది. జయప్రద సుమన్ముడి ముఖ్యపాత్రల రవ్వగు తారాగణమంతా

"సీతాకల్యాణం"లో రవి, సుమన్, జయప్రద

పాల్గొన్న ఈ రంగులమయమైన చిత్రానికి నిర్మాత శ్రీ పంచాల ఆనందరావు రచన: శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ, సంగీతం: కె వి మహాదేవన్ కెమెరా: కె ఎస్. ప్రసాద్ శ్రీ రమాకాంత్ వగయిరా టెక్నికల్ టీమ్ తరానికి ప్రత్యేకాకర్షణ కానున్నదని మనోహరమైన కథా సంగీతాలతో ఈ చిత్రం అభిమాన ప్రజలకు మహా తృప్తి కలగక తప్పదు.

కొత్తఇంగ్లీషు పుస్తకం

దక్షిణ భారతదేశ చరిత్ర

"ఎ హిస్టరీ ఆఫ్ సౌత్ ఇండియా" అన్న ప్రఖ్యాత గ్రంథ రచయితగా పేరొందిన నీలకంఠ శాస్త్రి (1888-1975) సుప్రసిద్ధులు అయితే దక్షిణ భారతదేశానికి అయిన సేవలు కేవలం ఆ విషయానికి సాహిత్యాభివృద్ధి చరిత్రకు పరిమితం కావేదు

1918 నుంచి 1891 వరకు ఇండియన్ సివిల్ సర్వీసులో పనిచేసిన శ్రీ నీలకంఠ శాస్త్రి కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆర్థికశాస్త్రం పరిశోధన ఇండియా అన్నసంస్థకు స్థాపకుడు ఆయనే దక్షిణ భారత పురావస్తు శాస్త్రాన్ని గురించి తెలుసుకోగలిగిన వారికి ఆయన వ్రాసిన "యాంటిక్వేరియన్ రిమెయిన్స్ ఆఫ్ సౌత్ ఇండియా" అన్న గ్రంథం రెండు సంపుటాలు అత్యంతోపయుక్తమైనవి

అయితే కేవలం పురావస్తు శాస్త్రపరమైన అన్వేషణలు మాత్రమే ఏ వ్యక్తి అగ్రశ్రేణి చరిత్రకారుడు కాలేడు అందుకు కావలసిన ఇతర అంశాలన్నింటిలో మనవారైన ప్రొఫెసర్ సంపాదించారు ఎస్ కృష్ణస్వామి అయ్యంగారి సహకారంతో ఆయన "ది హిస్టారికల్ ఇనిస్క్రిప్షన్స్ ఆఫ్ సౌత్ ఇండియా" అన్న గ్రంథాన్ని రచించారు అంతేకాక దక్షిణ భారతదేశంలోని నాణేలను గురించి ఆయన పెక్కు చరిత్రకారుల వ్యాసాలు వ్రాశారు కూడా.

"పరిణామం ఎంపైర్" అన్న గ్రంథంకూడా నీలకంఠ శాస్త్రి "ఏ న్యూ హిస్టరీ ఆఫ్ ది డెక్కన్ ఆఫ్ సదరన్ ఇండియా" అన్న మరొక గ్రంథాన్ని కూడా వ్రాశారు 1958లో వెలువడిన

బహిరంగ వేలం

హైదరాబాద్ సిటీసివిల్‌కోర్టు రెండవ అతిరిక్త జిల్లాజడ్జి విడుదలించిన కమీషన్ శ్రీ షాహ్ నూర్‌ఖాన్ బి.ఎ. ఎల్. ఎల్.బి. అడ్వొకేట్ వారి ఉత్తర్వుల ప్రకారం 1965 ఒ. ఎస్. నెం: 5లోని 375 ఐ.ఎ.నెం. 705 కేసుకు సంబంధించిన పాతిమాబేగం.వెర్సెస్ - వసుద్ మహమూద్ మరియు తదితరులకు చెందిన మరుకు సంబంధించిన ఆస్తి హైదరాబాద్ బాగ్ ఐ జాదు లో వున్న ఇల్లు నెం: 1-581-బి 15.7.1976 గురువారం ఉదయం 10 గంటలకు సి.ఎ.సి. సివిల్ జడ్జి వారి ప్రకారం ప్రదేశంలో బహిరంగ వేలం వేయబడును.

కండి కేట్ కార్పొరేషన్ (రిజిస్టర్డ్)
కరాచీ బేకరీ వారు
మోజంజాహీమార్కెట్. హైదరాబాద్ ఆ.ప్ర

(Khan & Sons)

కంపెనీ లా బోర్డు బెంచి సమక్షంలో
కంపెనీల 1956 చట్టం (1956 లోని 1) సెక్షన్ 141 నియమంలోను
మరియు

ది బేరియం కెమికల్స్ లిమిటెడ్ రామవరం

అలహాబాద్ బ్యాంకుకు చెల్లించవలసిన పరిశీలనలో తిరిగి హెచ్చించుటకుగాను ఫారం నెం. 14 లో వాటా పైటు చేయవలసిన 28.11.1974 మరియు 6.1.1975 తరీఖులను కంపెనీల రిజిస్ట్రారుకు పైటు చేయుటలో అయిన ఆలస్యానికి క్షమాపణ కొరకు ఉత్తర్వుల కొరకు కంపెనీ లా బోర్డు బెంచికి ఒక దరఖాస్తు పంపుటకు కంపెనీ ప్రతిపాదించియున్నది.

ఈ ప్రతిపాదన పర్యవసానము తరించేయెడల అట్టివారు బెంచి ఆఫీసర్ కంపెనీ లా బోర్డు 'ఎ', బ్లాక్. 5వ అంతస్తు, శాస్త్రీభవన్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రోడ్, న్యూఢిల్లీ - 110001 కు తమతమగల అభ్యంతరాన్ని, సిటిషన్‌కుగల స్వతంత్ర ఆధారాలను ప్రకటన తేదీ నుండి 21 రోజులలోపు పంపవలెను.

ది బేరియం కెమికల్స్ లిమిటెడ్,
డి. పి. దాపె
సెక్రటరీ.

రిజిస్టర్డ్ ఆఫీసు,
రామవరం.507118.
ఆంధ్రప్రదేశ్.
తేది: 6-7-76.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!



కేంద్ర ప్రభుత్వ పింఛన్‌దారుకు సౌకర్యం

హైదరాబాద్, జూలై 12

కేంద్ర ప్రభుత్వ పింఛన్‌దారులకు, రైల్వే, రక్షణశాఖ, తంతితపాలాశాఖ, పింఛన్‌దార్లకు మినహాయించి ప్రభుత్వ రంగ బ్యాంకులద్వారా పింఛన్ చెల్లించే పథకాన్ని విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఈ పథకం వివరాలను హైదరాబాదు సికింద్రాబాదులోని పింఛన్ చెల్లింపు కార్యాలయాలలోను, హైదరాబాదులోని జిల్లా ట్రెజరీ కార్యాలయాలలోను తెలుసుకోవచ్చును.

నిర్ణయించబడిన ఫారాలలో పింఛన్‌దార్లు వివరాలతో పాటు ఇ ప్లా బిశెలు పు కో వా లి. పై కార్యాలయాలలో సమర్పించే ఈ ఫారాలను జూలై 25వతేదీలోపల తమకు పింఛన్ చెల్లించే కార్యాలయాల్లో పింఛన్‌దార్లు యివ్వాలి.

బొబుసాయిపేట విద్యుదీకరణ

నల్లగొండ, జూలై 12

నల్లగొండజిల్లామిర్యాలగూడెంలూకొబొబుసాయిపేటగ్రామంలో విద్యుదీకరణను ఇటీవల రాష్ట్ర దేవాదాయమంత్రి శ్రీ పాగి నూర్యనారాయణరాజు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంగా సభకు జరిగిన స్వాగత సత్కారం శ్రీ నిమ్మల రాములు అధ్యక్షత వహించారు.

విద్యుదీకరణ గ్రామసర్పంచ్ శ్రీయుం. వెంకటరెడ్డి స్వాగతం పలికారు. యువజన కాంగ్రెస్ కార్యకర్త శ్రీ సర్వయ్య గ్రామ అవసరాలను వివరిస్తూ మంత్రికి ఒక విజ్ఞాపనపత్రాన్ని సమర్పించారు. మిర్యాలగూడెం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీ యస్. శేషగిరిరావు కూడా ప్రసంగించారు. శ్రీ కృష్ణమూర్తి వందన సమర్పణ గావించారు.

అచ్చంపేట తాలుకా చెంచులకు విదేశీ దుస్తుల పంపిణీ

అచ్చంపేట, జూలై 12

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట తాలూకాలోని ముప్పై తొమ్మిది గ్రామాలకు చెందిన మూడు వందల ఆరువేల మూడు మంది చెంచులకు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ ఇటీవల విదేశాలనుండి బహుమతిగా వచ్చిన దుస్తులను పంపిణీ చేశారు.

శ్రీ దివ్యజ్ఞానానంద మిషన్ వారు ఈ దుస్తులను సరఫరా చేశారు.

స్వార్థపరుల దోపిడీ నుండి ఉపాధ్యాయులకు రక్షణ

కేంద్ర మంత్రి నూరుల్ హసన్ హామీ

మద్రాసు, జూలై 12 (సమాచార్)

ఉపాధ్యాయులు స్వార్థపరుల దోపిడీకి గురికాకుండా నిరోధించడంలో కేంద్ర ప్రభుత్వం తన యావచ్ఛక్తిని వినియోగిస్తుందని కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నూరుల్ హసన్ నిన్న తమిళనాడు ప్రాథమికోపాధ్యాయుల సమాఖ్య ఏడవ వార్షిక సమావేశంలో అన్నారు.

"జాతి భవితవ్యాన్ని నేడు ఉపాధ్యాయుల హస్తగతం చేశారు" అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నమాటలను శ్రీ హసన్ ప్రస్తావించి, ఉపాధ్యాయులు తమకు అప్పగించిన దానిని భక్తిశ్రద్ధలతో నిర్వర్తించడంలో ప్రభుత్వం అన్ని విధాల రక్షణ కల్పిస్తుందని ఆయన అన్నారు.

ప్రధాని ఆర్థిక కార్యక్రమాన్ని సమర్థిస్తూనే ఈ ఉపాధ్యాయ సమాఖ్య చేసిన ప్రతిపాదన ఆయన ప్రస్తావించి, ఈ కార్యక్రమం సంక్షుభితమైన రాజకీయీకరణతో అలపెట్టిందికాదని కనుక ఈ జాతీయ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొనడం జాతికి ప్రయోజనకరమని అన్నారు.

"కనుక మేము ఉపాధ్యాయులను పార్టీ ప్రయోజనాల కొరకు వాడదలచుకోలేదు. ఇతరులుకూడా తమపార్టీ సంకుచిత పార్టీ ప్రయోజనాలకు, సర్వప్రయోజనాలకోసం వాడుకోరాదు ఉపాధ్యాయులకి సంబంధించిన స్థానిక విభేదాలవల్ల ఏర్పడిన కల్లోలం స్థితికి అతీతమైన గౌరవప్రదమైన స్థానం వున్నదిగా ఆవే శ్రీహసన్ అన్నారు."

బావాపల్లిలో నారికురుపు వ్యాధి నిరోధానికి విజ్ఞప్తి

కొల్లాపూర్, జూలై 12

కొల్లాపూర్ సమితి తిరుమలాపురం పంచాయతీలోని బావాపల్లిలో ఉన్న నారికురుపు వ్యాధిని నిరోధించడానికి గ్రామంలో ఉన్న దిగుడు బావిని పేడుడు బావిగా మార్చాలని తిరుమలాపురం గ్రామ సర్పంచ్ శ్రీ హాప్పీ అన్నారు.

కొల్లాపూర్ సమితి కార్యాలయంలో ఈ నెల ఐదవ తేదీన, జాగర్ కర్నూల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీవెంకట్రాది అధ్యక్షతన జరిగిన సమితి త్రైమాసిక సమావేశంలో శ్రీ హాప్పీ తమ గ్రామ సమస్యలను వివరిస్తూ పైవిషయాన్ని తెలియ చేశారు.

పంగాపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాను ఇటీవల పాదయాత్ర జరిపినపుడు ఈ గ్రామ ప్రజలు చుంచిపోట్ సౌకర్యాన్ని విస్తరించవలసిన కోరారని తెలిపారు. బెక్కం గ్రామ సర్పంచ్ శ్రీ గోవింద గౌడ్ మాట్లాడుతూ తమ పంచాయతీలో చెంచుల పాఠశాల భవనాల మరమత్తులు చేయించాలని కోరారు.

గ్రామం మధ్యలో ఉన్న కళాశాలకు తమ ఊరికి దూరంగా ఎర్రాటు చేయాలని పెంజర్ల గ్రామసర్పంచ్ శ్రీ సాంబయ్య కోరారు.

పంచాయతీల పర్యవేక్షణాధికారి శ్రీ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈనెల 15వ తేదీలోగా ప్రతిపంచాయతీలోని ప్రజాపంపు లన్నింటిలోను, చెడిపోయిన గట్టు పైపు పంపులను సైగ మొక్కలు నాటాలని కోరారు.

రామన్నపేటలో వనమహోత్సవం

రామన్నపేట, జూలై 12

నల్లగొండ జిల్లా రామన్నపేటలో ఈ నెల ఎనిమిదవ తేదీన వనమహోత్సవం జరిగింది. ప్రజలందరు చెట్టునాటి కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ బ్లాక్ డెవలప్ మెంట్ అధికారి శ్రీ మహమ్మద్ హుస్సేన్ ఇక్కడ రెండువేల ఐదువందల మొక్కలను నాటించారు. ల్యాండ్ సర్వేయింగ్ విభాగం అదనపు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ కె. గంగారామ్, తహసీల్దార్ శ్రీ డి. వి. కృష్ణ తమకార్యాలయాలలో మొక్కలు నాటారు.

ఎ.పి.ఐ.డి.సి. మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. రామారావు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 12

రాష్ట్ర పారిశ్రామిక పౌకర్యాల కార్పొరేషన్‌కు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.పి. రామారావు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ (ఎ.పి.ఐ.డి.సి.) మేనేజింగ్ డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

పారిశ్రామిక పౌకర్యాల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా 1974లో శ్రీ పి. పి. రామారావు బాధ్యతలను స్వీకరించిన తర్వాత 50 కోట్ల పెట్టుబడితో పటాంచెరు వద్ద పారిశ్రామికాభివృద్ధి ప్రాంతాన్ని, రామచంద్రాపురంవద్దగల విద్యుత్ పరికరాల సంస్థ అనుబంధ పరిశ్రమలను, జీడిమెట్ల వద్ద ఐ.పి.ఎల్. అనుబంధ పరిశ్రమలను గుర్తించారు. హైదరాబాద్. పరంగల్ వద్ద ఆదోనగర్‌లను, కొత్తూరు వద్ద పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాన్ని నెలకొల్పారు.

ఆర్థిక కార్యక్రమ ప్రచారోత్సవాలు

(ఆంధ్రభూమి విలేకరి)
పెద్దపల్లి, జూలై 12

అత్యవసర పరిస్థితి ప్రకటించి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న ఆర్థిక కార్యక్రమం ప్రచారోత్సవాలలో ఒక భాగంగా ఇటీవల పెద్దపల్లిసమితి అప్పన్నపేట గ్రామంలో బహిరంగసభ జరిగినది. జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ అత్యయ్య రావు, బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ ఎ.పాండురంగారావు ప్రభృతులు ప్రజాధన ఆర్థిక కార్యక్రమాన్ని గురించి ప్రసంగించారు.

సుల్తానాబాద్ సమితిలోని సుల్తానూర్, పర్సాపూర్, పెద్దాపూర్ గ్రామాలలో కూడ బహిరంగసభలు జరిగాయి. సుల్తానాబాద్ బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ పి.తిరుపతిరావు ఈసభలలో ఉపన్యసిస్తూ ఆర్థిక కార్యక్రమం క్రింద సమితిలో నిర్వహించిన బహిరంగసభల్లో అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

15వేల విలువైన వెండి పట్టివేత

మధుర, జూలై 12 (సమాచార్)

తమిళనాడులోని రామనాథపురం జిల్లా దేవీపట్టణం వద్ద ఒక గ్రామంలో పాతిపెట్టిన 15 వేల రూపాయల విలువైన వెండిని ఇటీవల కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఇద్దరు వ్యక్తులను కూడా అరెస్టు చేశారు.

డిబేరియం కెమికల్స్ లిమిటెడ్
బోపుట, కనుపించక పోవుట, దొంగిలించుట
శ్రీ ఆర్. ఎస్. పెర్సర్ పేరునవున్న బేరియం కెమికల్స్ లిమిటెడ్. 25 వాటాలు నెంబర్: 9826/1950 లక్షల 5 వాటా సర్టిఫికెట్లు పోయినవిగాను, కనుపించనటుగాను లేదా దొంగిలించబడినవిగాతలంచబడుచున్నవి. ఈ సర్టిఫికెట్లకు సంబంధించి ఏదైనా క్లెయిమ్‌ను ప్రకటన తేదీ నుండి ఒక నెలలోపు కంపెనీ రిజిస్ట్రార్ ఆఫీసు, రామవరం పోస్టు, అమ్మంజిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు అందజేయవలెను లేని పక్షంలో పైన పేర్కొన్నట్టి యజమానికి డూప్లికేట్ వాటా సర్టిఫికెట్లు యివ్వబడును తదుపరి ఎట్టి క్లెయిములు పరిశీలింప బడవు
ది బేరియం కెమికల్స్ లిమిటెడ్ తరపున
డి. పి. దాపే.
సెక్రెటరీ
రిజిస్టర్డ్ ఆఫీసు.
రామవరం.507118.
ఆంధ్రప్రదేశ్.
తేది: 6-7-1976

ముషీరాబాద్‌లో, మాజీ కౌన్సిలర్ శ్రీ నారాయణస్వామి ఇంటి సమీపంలో
స్వాధీనంతో గొప్ప వేలం అమ్మకం
ఒక అందమైన ఆర్. సి. సి ఇల్లు నెం: 1-8-883 లకు. సహా రైస్తనేత్. పోరింగ్ మరియు అందమైన రెండు రెకోలాస్. కిచెన్ అలమారాలు గోడలకు అమర్చి యున్నవి. యీ యింటిని ఆదివారం. 18.7.76 ఉదయం 11 గంటలకు ఆకర్షు వేలం వేయబడును.
సంప్రదించండి: అబ్దుల్ గఫూర్ & సన్స్, ఆక్షనీర్స్,
ఫతా బజార్, హైదరాబాద్. ఫోన్: 41142
Khan & Sons

కోడిపిల్లల అమ్మకం
కోళ్ళపారం మొదలు పెడుతున్నారా? లేదా స్టాక్‌ను మార్చుచేస్తున్నారా
హైబ్రిడ్ కోడిపిల్లల ప్రత్యేక రకం
మా న్యూ స్ట్రెయిన్ 0068 కొనండి
వేసవి కాలంలో కూడా మంచి వుమ్మకంగా ఉత్పత్తి నిచ్చుటకు దేశీయ వాతావరణ పరిస్థితులకు అనుకూలమైనవి.
మా వద్ద కోడిపిల్లల కొనండి-అని మంచి గ్రుడ్లను యిస్తాయి.
కపూర్ హాట్చ్రీ ఫరం
96, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500038 ఫోన్: 32405

ఇదిగో, 4 అమోఘమైన ఫిలిప్స్ ట్రాన్సిస్టర్లు


ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్. సిపారసు చేయబడిన రిటైల్ ధరలు ఎక్సైజు డ్యూటీలో సహా. స్థానిక పన్నులు అదనం.
పైన పేర్కొన్నదాన్లో సమీప డీలర్స్ వివరాలు తెలుసుకుని సంప్రదించండి.
CMPH. 3B.149.76

అలసట చెందితే-


పట్టుబడ్డ మైన హెచ్చరిక: సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం
STATUTORY WARNING: CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH
CMVS-164303 TBL

సర్కసుల్లో వన్యమృగాల శిక్షణకు స్వస్తి చెప్పాలని సంక్షేమ సంస్థ సూచన

పాండిచ్చేరి, జూలై 12 (సమాచార్)

సర్కస్‌లలో వన్యమృగాలకు శిక్షణ ఇచ్చే అలవాటును అంతం చేయడానికి జీవహింసా నిరోధక శాసనంలో సవరణ చేయాలనీ, అంతవరకు సంక్షేమసంస్థ ప్రభుత్వాన్ని కోరిందని అధ్యక్షురాలు శ్రీమతి రుక్మిణీ అరుండేల్ నిన్న పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ఈ విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆమె అన్నారు.

స్కాండినేవియా దేశాలయిన స్వీడన్, డెన్మార్క్, ఇంకా పులుపు సర్కస్ లో వినియోగించే అలవాటును ఎప్పుడో స్వస్తి చెప్పాయని ఆమె తెలిపారు.

అంతరించుటవల్ల దయ చూపడం వినయమై ప్రజాసామాన్యానికి శిక్షణ ఇవ్వడంకోసం త్వరలో హ్యూమన్ ఎడ్యుకేషన్ సెంటర్ అనే సంస్థను మద్రాసులో ఈ సంవత్సరంగాని వచ్చే ఏడుగాని ఇంకా సంక్షేమ సంస్థ ప్రదాన కార్యాలయమైనదానికి సర్కస్ ప్రారంభించిన సమ్మానని ఆమె తెలిపారు.

ఈ సెంటర్ కార్యక్రమంలో ప్రభుత్వ విద్యా శాఖ పాల్గొంటుందని, క్రమంగా విద్యా ప్రణాళికలోను జీవకారుణ్యాలు వంటి విషయాలు చేర్చే అవకాశం వుంటుందని ఆమె అన్నారు.

ఈ సంవత్సరంగాని, వచ్చే ఏడు ప్రారంభంలోగాని అఖిలాభారత ఇంకా సంక్షేమ మహాసభ ఢిల్లీలో జరుగగలదని ఆమె అన్నారు.

ఇక్కడలాగ పైప్ నీళ్ళు అధికారాన్ని ఇంకా సంక్షేమ సంస్థకు ఇవ్వాలని, ఈ సంస్థ కార్యవర్గం మొన్న జరిగిన సమావేశంలో ప్రభుత్వాన్ని కోరిందని ఆమె తెలిపారు.

అఖిలభారత జానపద కళోత్సవాలు

హైదరాబాద్, జూలై 12

అఖిల భారత జానపద కళోత్సవాన్ని 1977 జనవరి 14వ తేదీ నుండి వారం రోజులపాటు జరుపాలని ఈ నెల 4వ తేదీన విద్యా సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించిన సమావేశమయిన ఉత్సవ ఆహ్వాన సంఘం శాస్త్రీయంగా నిర్ణయించింది. ఈ ఉత్సవాన్ని విజ్ఞాన కళాశాల మైదానంలో గాని, లాల్‌బహదూర్ స్టేడియంలో గాని జరుపాలని కూడా నిశ్చయించింది.

ఉత్సవ నిర్వహణ నిమిత్తం వివిధ ఉపసంఘాలు ఏర్పాటు ఈ సమావేశంలో జరిగింది. ఆర్థిక ఉపసంఘానికి సంస్థాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ బుక్కపాక లక్ష్మణాచారి, సాంస్కృతిక ఉపసంఘానికి సుప్రసిద్ధ నటిమణి శ్రీమతి జమునా రమణారావు, పబ్లిసిటీ ఉపసంఘానికి సంఘ సంక్షేమశాఖామంత్రి శ్రీ కొట్టం శ్రీరామమూర్తి, ప్రత్యేక సంచిక ఉపసంఘానికి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ అధ్యక్షుడు శ్రీ కె. వి. గోపాలస్వామి, ఆతిథ్య ఉపసంఘానికి పశుసంవర్ధక శాఖామంత్రి శ్రీ ఎన్. వెంకటరామారెడ్డి, రంగస్థలం, ఆడిటోరియం ఉపసంఘానికి దేవాదాయ శాఖామంత్రి శ్రీ కె. వి. కేశవులు, ప్రచార ఉపసంఘానికి మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ డి. మహేంద్రనాథ్ అధ్యక్షులుగా ఏర్పడ్డారు.

సమావేశం ప్రారంభంలో ఉత్సవ ఆహ్వానసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. వి. రెడ్డి స్వాగతం చెప్పి, ఉత్సవ కార్యక్రమం సన్నాహాలను గురించి వివరించారు.

ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షురాలు శ్రీమతి వి. పి. మాణిక్యమ్మ ధన్యవాదాలతో సమావేశం సమాప్తమైంది.

పాత విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి

సికింద్రాబాద్, జూలై 12

ప్రస్తుత విద్యావిధానాన్ని రద్దుచేసి, 1960 కి ముందున్న పాతవిధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ రాష్ట్ర యువజన రిపబ్లికన్ పార్టీ పక్షాన విన్న గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారేకు ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు. పబ్లిక్ కలెక్టరు ఆఫీసు, ఇతర కేంద్ర ప్రభుత్వ ఆఫీసులు సికింద్రాబాదులో ఏర్పాటు చేయాలని, హోటల్ రేట్లను తగ్గించాలని, ప్రైవేటు పార్టీల టెలిఫోన్ కాల్ చార్జీలు 75 పైసల నుండి 40 పైసలకు తగ్గించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై తగిన చర్య తీసుకుంటామని గవర్నర్ వారికి ఇచ్చారు.

ఆకాశవాణి
బుధవారం
14-7-1976

హైదరాబాద్-ఎ

ఉదయం 6.10 భక్తిరంజని తిరుప్పావై ఉదయం 8.30కు గీత మధ్యాహ్నం 12.05 సాయంత్రం 5.45కు డి. పద్మా గానం. మధ్యాహ్నం 11.45 ఉన్నత పాఠశాల అక్షరమే మంత్రం కిరోసిన్ పంపు చెడిపోయిందా? చెప్పేవారెవరు? రూపకం ఎదవ తరగతి విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర పాఠం 1.30 మహిళా సమాజం నేటి పరిస్థితులో మా ఉద్యోగాలు - దొరకాలేగం రాత్రి 9.45 పల్లెసీమ. సాంకేతిక శాస్త్రీయ సత్రికా కార్యక్రమం.

హైదరాబాద్-బి

మధ్యాహ్నం 2.50కు తిరిగి రాత్రి 9.00కు పేక్ బావుడ్ తబ

యువవాణి

ఉదయం 7.05 హిందూస్థానీ సంగీతం 7.20 యూనివర్సిటీ విద్యార్థులకు "డిగ్రేడ్ ఎకనామిక్ గ్రాండ్" గీతా నరసింహ అంధ్ర ప్రవచనం "మూవీఫూడ్ ఇన్" ఎస్. గాయత్రి సంగ ప్రవచనం "టెన్ బెస్ట్ గుడ్ సైకోగ్రాఫీ" టి. వి. సత్యనారాయణరావు ప్రవచనం 7.50 కరుణ తరంగిణి స్వాతంత్ర్యసంగ్రామ్ ఆర్. మనోహర్ జనపదగీతాలు సాగరూపకం సాయంత్రం 6.10కర్ణాటక సంగీతం ఆర్. పద్మ: గానం 6.20 ఏ మ్యూజిక్ సమర్పన్ రూపకం రతన, పద్మర్పణ. స్వర్ణ అల్లా.

విజయవాడ

ఉదయం 6.10 భక్తిరంజని దేశభక్తి గేయం. శ్రీరామ పదేళ్ళ ఎదార ప్రవచం. 7.45 ఒక్కొక్క పెట్టు కదంబ కార్యక్రమం సమర్పణ వి. రామమోహనరావు పాటలాటిక మనమ్. పల్లాడు తిల్లా ప్రగతి-రూపకం. ఉదయం 8.30కు మధ్యాహ్నం 12.05కు ఏలూరు సత్యనారాయణ గానం సాయంత్రం 6.30 యువవాణి రాత్రి 8.15 రండి దయచేయండి నాటకం రతన ఆదివిష్ణు 9.30 లలిత సంగీతం.

విశాఖపట్టణం

మధ్యాహ్నం 1.05 లాలీగుడి జయరామన్ వయోలిన్: సాయంత్రం 5.45 ఓలేటి వెంకటేశ్వర్లు: గానం.

కడప

ఉదయం 7.30 ఎమ్. ఎల్. వసంతకుమారి: గానం మధ్యాహ్నం 1.00 సంగీతమధ్యాహ్నం వళని విజయలక్ష్మి: గానం కమలా కైలాసనాథన్: గానం. రాత్రి 9.30కు కవితా పైయంతి. డాక్టర్ జి. రామమూర్తి. ఎల్. నారాయణ.

టెలివిజన్ కార్యక్రమం

రాత్రి 8.40 నుండి 9.10 మరణం వరకు జీవితాలపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుగులో కిరణ్ కార్యక్రమం. కర్ణాటక లలిత సంగీతం ఎమ్. పి. సారథి పాడే సంగీతం, భారతీయ సమాచార చిత్రం.

ప్రాథమిక విద్య జాతీయానికై ప్రొఫెసర్ దోండే సూచన

ఇజ్జత్ జూలై 12 (సమాచార్)

దేశంలో ప్రాథమిక విద్యజాతీయం చేయాలని, అఖిలభారత ప్రాథమికోపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ అరుణ్ దోండే కోరారు.

ప్రాథమిక తరగతులను నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై నిషేధం విధించాలని కూడా నిన్న ఇక్కడ జరిగిన ఇజ్జత్ ప్రాథమికోపాధ్యాయ సంఘం రజతోత్సవ వార్షిక సభకు అధ్యక్షత వహిస్తూ ఆయన అన్నారు.

కేవలం ధనికుల పిల్లలు మాత్రమే తదనగల కొనిన ప్రైవేటు విద్యా సంస్థలకు లభిస్తున్న హోదా, రాజకీయాన్ని కూడ ఇటీవల ప్రధాన దృష్టికి తెచ్చినట్లు ప్రొఫెసర్ దోండే చెప్పారు. ప్రజాస్వామిక సోషలిస్టు సమాజంలో ప్రాథమిక విద్యా స్థాయిలోనే సంపన్న, పేద విద్యార్థుల మధ్య తారతమ్యం ఉండటం విచారకరమని అన్నారు.

ఈ విషయమై శ్రీమతి గాంధీ తమ అభిప్రాయం వెల్లడించనప్పటికీ, ఆమె ఇందుకు వ్యతిరేకించే సూచన కూడా తనకు కన్పించలేదని ప్రొఫెసర్ దోండే అన్నారు.

జాతీయ స్థాయిలో ఒక చట్టబద్ధమైన సంఘాన్ని నెలకొల్పి 7 వ తరగతి వరకు విద్యా వ్యవహారాలను అప్పగించాలని ఆయన సూచించారు.

బొంబాయిలో వచ్చే డిసెంబరులో జరిగే జాతీయ ప్రాథమిక విద్యాసదస్సులో ఈ విషయంలో పాటు. ప్రపంచ ప్రాథమికోపాధ్యాయ సంఘస్థాపన గురించి కూడా చర్చించగలమని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో బస్సు రైలు ఢీకొనగా 30 మంది మృతి

రావల్పిండి, జూలై 12

ఇక్కడికి 350 కి.మీ. దూరంలోని షాహిరాబాద్ రైలు స్టేషను సమీపంలో మలికాబాలాలోకి రైల్వే క్రాసింగ్ వద్ద ఎక్స్‌ప్రెస్ రైలు ఒక ప్రయాణికుల బస్సుతో ఢీకొనడంవల్ల కనీసం 30 మంది మరణించి పుంటారని, 40 మందికి గాయాలు తగిలాయని ఇక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ప్రమాదానికి గురి అయిన వారంతా బస్సులోని వారు. వారు బస్సులో పెళ్ళికి తరలి వెళ్ళుతున్నారు. ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజను పట్టాలు తప్పింది.

రైలు దగ్గరికి వస్తుండడం చూసి బస్సు డ్రైవర్ బస్సును రైలు పట్టాల మీదే వదలి సీటులోంచి దూకి పారిపోయాడని, ఈ వార్తలు తెలుపుతున్నాయి. తర్వాత అతనిని పోలీసులు అరెస్టు చేశారు.

పాకిస్తాన్ రైల్వే మంత్రి శ్రీ హనీఫ్ అల్లా ఖాన్ ఈ ప్రమాదాన్ని గురించి దర్యాప్తు జరుపవలసిందిగా ఉత్తరువు చేశారు.

పోలీస్ స్టేషన్లలో ఆధునిక సౌకర్యాలు

అల్లెప్పీ, జూలై 12 (సమాచార్)

కేరళలో ఇకముందు నిర్మించబోయే పోలీస్ స్టేషన్లన్నీ ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేయవస్తున్నట్లు కేరళ హోంమంత్రి అన్నారు.

ఇక్కడికి 75 కి.మీటర్ల దూరంలోని పంబలం వద్ద అక్షరధామం అన్నదానపు ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను ఈ నెల 10న ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పైవిధంగా చెప్పారు.

ఇకపై నిర్మించే పోలీస్ స్టేషన్లలో వర్షపు నీరు కూడ్చుటకే గది, పుడుపు లను, త్రాగేందుకు నీళ్ళపంపులను ఉంచే గదులు, జాగికి అమర్చబడిన బాత్‌రూంలు కాన్ఫరెన్స్‌హాల్, విడిదిగృహాలు కూడా ఉండేలా చేయడానికి విభాగం ప్రత్యేకంగా ఏర్పాటుచేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

గ్రామాల్లో పొదుపుపై బ్రాంచి పోస్టు మాస్టర్ల శిక్షణా తరగతులు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జూలై 12

గ్రామీణ ప్రజలకు పన్నిహితంగా ఉండే బ్రాంచి పోస్టుమాస్టర్లు ప్రజలలో పొదుపును అలవరచడానికి ప్రయత్నించాలని, ఇక్కడ బ్రాంచ్ పోస్టు మాస్టర్ శిక్షణా తరగతులకు ప్రారంభోత్సవం సందర్భమున, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ శంకర్ ప్రసాద్ అన్నారు.

జాతీయ పొదుపు అడ్వైజర్ రీజనల్ డైరెక్టరు శ్రీ షేక్ బహదూర్ అధ్యక్షత వహించారు. పోస్టాఫీసుల సూపరింటెండెంటు శ్రీ శంకరుడు జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ రామచంద్రరావు, జిల్లా జాతీయ పొదుపు అధికారి శ్రీ రామస్వామి ప్రసంగించారు.

పౌలం పనులు

తొన్న, వజ్ర మొక్కజొన్న వంటి పెట్టుపెర్లను విత్తడం ఆలస్యం చేసిన కొద్దీ దిగుబడులు తగ్గిపోయే అవకాశం వుంది. కనుక ఇంకా ఈ పెర్లను విత్తని ప్రాంతాలలో ఇన్నాళు వరే వర్షాలను వినియోగించుకొని వీలైనంత ముందుగా విత్తుకోవాలి. జిరో తొన్నను ఈ నెల మధ్య వరకు విత్తడం వీలుకానిచోట్ల ఈ పెరుకు బదులు రాగి, కొర్ర, ఆముదం, వజ్ర, మొక్కజొన్న వంటి పెర్లను వేసుకోవడం మంచిది. ఈ నెలాఖరువరకు విత్తడం వీలుకాని చోట్ల ప్రొద్దుతిరుగుడు పువ్వు పెరుమ వేసుకోవచ్చు. కరీంనగర్, మెదక్, నిజామాబాద్ జిల్లాలోను, వరంగల్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలోను జిరో తొన్నను వేసుకోవటానికి వీలుకాని చోట్ల ఈ నెల మధ్యవరకు మొక్కజొన్న పెరుమ వేసుకోవచ్చు. అదేవిధంగా పొదాలణంగా జిరో వేయకపోగను జూలై మొదటివారంలో వల విత్తేచోట్ల ఇంకా ఈ పెరుమ విత్తని ప్రాంతాలలో ఈ పెరుకు బదులు ఆముదం, నువ్వులు, ప్రొద్దుతిరుగుడు పువ్వు పెరుమంటి పెర్లను ఇప్పుడు వేసుకోవచ్చు. కంది, పెసర, మినుము వంటి వర్షాదినుసుల పెర్లను ఈజూలై మొదటివారంలోపల విత్తని ప్రాంతాలలో ఈ నెలాఖరులోగా వీలైనంత ముందుగా విత్తుకోవాలి.

పరిశీలక్ రకం ప్రతి విత్తనాలను తయారు చేయటానికి గాను విత్తనాభివృద్ధి క్షేత్రాలను ఏర్పాటుచేసే రైతులు ఈ సంవత్సరం ప్రతి విత్తనాలు తయారు చేయటానికి అవసరమయ్యే తల్లి, తండ్రి రకం విత్తనాలను అందే.. లక్ష్మీ రకం ప్రతి విత్తనాన్ని, యస్. వి. రెండు వందల ఎనభై రకం ప్రతి విత్తనాన్ని వ్యవసాయాధికారి దామోదరుమండి పేకరించుకోవచ్చు.

వివరాకిణ మందులను కొనుగోలు చేసేవారు, అనుమతిపత్రంవున్న డీలర్ల వద్దనుండి మాత్రమే వీటిని కొనుగోలు చేసుకోవాలి కొనేముందు ఆయా సంచుల మీద ప్యాక్టిస్టు ఐ యస్. ఐ ముద్ర వున్నదో, లేదో చూడాలి. ఈ వివరణ మందుల నాణ్యత విషయమై అనుమానం కలిగితే మండల వ్యవసాయాధికారి తెలియచేయాలి ఎందుకంటే ఈ మందుల నాణ్యత విషయమై అధికారాలు వ్యవసాయాధికారులకు యివ్వబడినవి.



నిజామాబాదు టౌనుహాలులో "ప్రజాసాహితి" అవతరణోత్సవంలో సంస్థ సహాయకార్యదర్శి శ్రీ బైనదేవదాసు ప్రసంగిస్తున్న దృశ్యం. శ్రీ రావురెడ్డి, శ్రీ ఏ.బి.కె. ప్రసాద్, శ్రీమతి విజయభారతి, కుమారి కోడూరి విద్యావతి, శ్రీ సంద్రా తదితరులుకూడా వేదికపై కలరు.

'ప్రజాభీష్టాన్ని గుర్తించని పరిపాలన యంత్రాంగం సమర్థతకోల్పోతుంది'

ఓమ్ మెహతా హెచ్చరిక

న్యూఢిల్లీ, జూలై 12 (సమాచార్)

పరిపాలన యంత్రాంగం పౌరుల కార్మిక కార్యక్రమాలను త్వరితగతి అమలు పరిచడానికి తోడ్పడాలని కేంద్రప్రభుత్వం దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ ఓం మెహతా ఇక్కడి "కేంద్రకులకు శిక్షణపై జాతీయ సదస్సులో" ప్రారంభిస్తూ కోరారు.

ఈ సదస్సు భారత పౌర పరిపాలన సంస్థలో జరుగుతోంది.

"పరిపాలన యంత్రాంగం ప్రస్తుతమైన మార్పులను కోరుతున్న ప్రస్తుత జాతీయ వాతావరణానికి అనుగుణంగా ప్రవర్తించకపోతే, తన విధులను సమర్థవంతమ, అర్థవంతం కోల్పోతుంది" అని ఆయన హెచ్చరించారు ఇంకా ఇలా అన్నారు

"విధుల ప్రారంభించిన బృహత్తర సాంఘికార్థిక కార్యక్రమాలు దేశంలోని పరిపాలన యంత్రాంగానికి పెద్ద సవాలు అయి, పరిపాలన యంత్రాంగం వాటికి అనుగుణంగా నడిచినే, ప్రజలక్కడి ఉద్దేశాలను సకాలంలో సాధించగల సమర్థమైన సాధనంగా పరిణమిస్తుంది.

"వ్యక్తులు, బృందాలు, పెద్దసంస్థలు కూడ ఇప్పుడుగాని, మరొకప్పుడుగాని ఒక పరివర్తన పడిపోయి, మూతపడ్డమనేగుణాన్ని కోల్పోతాయని ప్రవృత్తి కలిగి వుండాలి. కొన్ని సమయాలలో మార్పంటే భయపడుతుంటారు" అని ఆయన అన్నారు.

"పరిపాలన యంత్రాంగం తీవ్రమైన మార్పులను కోరుతున్న ప్రస్తుత జాతీయ వాతావరణానికి అనుగుణంగా ప్రవర్తించకపోతే, తన విధులను సమర్థతను, అర్థతను

కర్నూలు జిల్లా గిరిజనుల సంక్షేమం కార్యక్రమాలు

—లెజిస్లేటివ్ కమిటీ పరిశీలన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, జులై 12 — గిరిజనుల సంక్షేమం పరిస్థితులను పరిశీలించడానికి ఏర్పాటు అయిన లెజిస్లేటివ్ కమిటీ సభ్యులు బైర్లుటి ఇటీవల ఇక్కడికి వచ్చి జిల్లా అధికారులతో చర్చలు జరిపారు.

విన్నపాలతులను సంబంధించిన శాఖల రికార్డులను ఆఫీసర్ శ్రీ గురప్ప ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఎరుకలు, యానాదులు మరియు చెంచుతాండులకు చెందిన సుమారు 32 వేల మంది కొండకెగలవారు నివసిస్తున్నారని అన్నారు.

వీరిలో మూడు లక్షల మందికి పైగా గిరిజనులు కెగలవారుకూడ వున్నారని, వారితో బోయ, దొమ్మర, సిద్ధిబుంట్ల మొదలైన విధిభారీ జాతులవారు కలరని ఆయన పేర్కొన్నారు

షెడ్యూల్ తెగల వారికోసం 10 ఎకరాలు మోడల్ స్కూళ్ళను ఒక ఆశ్రమ ప్రైమరీ స్కూలును నిర్వహిస్తున్నట్లు. వాటిలో 26 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నట్లు ఆయన తెలియజేశారు ఈ 11 స్కూళ్ళలో మొత్తం విద్యార్థులసంఖ్య 720 అని అన్నారు

ఈ తెగలవారి పిల్లలకోసం శ్రీశైలం బైర్లుటి సంస్థాన, ఆళ్ళగడ్డ ఆలూరు, పాణ్యంలలో నిర్వహిస్తున్న ఆరు హాస్టళ్ళలో 868 మంది విద్యార్థులు వున్నారని అర్హులకలిగిన విద్యార్థులు అందరికి స్కాలర్ షిప్‌లు ఇవ్వడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

ఈ స్కాలర్‌షిప్పులు ప్రీ-పోస్టు మెట్రిక్ తరగతుల విద్యార్థులకు మంజూరు చేస్తున్నట్టు రిక్లమేషన్ ఆఫీసర్ శ్రీగురప్ప చెప్పారు 34 కేంద్రాలలో ప్రత్యేక పౌష్టిక ఆహార కార్యక్రమాన్ని అమలుజరుపుతున్నట్టు దానివల్ల 2 88 మందిఎయిడ్‌పొందుతున్నట్టు ఆయన పేర్కొన్నారు

ప్రహరీ గోడ, బిడ్డ తల్లులకు ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు ఆహారం సప్లై చేస్తున్నట్టు చెప్పారు

ఈ కార్యక్రమం అమలుకు 35370 రూపాయలు అప్పు పెడుతున్నట్టు తెలిపారు 128 గూడెములలో నివసిస్తున్న 24438 మంది చెంచుల గురించి ఆయన వివరించి వారికి అడవులలోని దివ్యతరహా ఉత్పత్తులను వాడుకోవడానికి అనుమతి ఇవ్వడం జరిగిందని వారు జాతి ఆర్థికాభివృద్ధిలోని చెంచు కో ఆపరేటివ్ సొసైటీలో జరిపి చేస్తారని అన్నారు.

ఎంతమంది చెంచువారు ఏ వృత్తులలో వున్నారో తెలుసుకోవలసిందని కమిటీలోని సభ్యులు రిక్లమేషన్ ఆఫీసర్ శ్రీ గురప్పను అడుగగా అందుకు సంఖ్యా వివరాలు అందుబాటులో లేవు అ... పెక్కుమంది చెంచువారు జిల్లాలోని వారి టెక్నికల్ సంస్థలలో పనిచేయడానికి బదులు ఉపాధ్యాయ వృత్తిలో శిక్షణ పొందడానికి ఇష్టపడుతున్నట్టు ఆయన చెప్పారు.

అడవి జాతులకు చెందిన చెంచులకు అటవీ శాఖలో ఉద్యోగాలు చూపాలని కర్నూలు కలెక్టరు శ్రీ నాగేశ్వరరావు సలహా ఇస్తాను

చెంచులోకోసం బైర్లుటి గ్రామంలో అగ్రికల్చరల్ పరిశ్రమ హనీపీస్ పేట ఉత్పత్తి పరిశ్రమ మొదలైనవాటిని నెలకొల్పే ఉద్దేశంలోవున్నట్టు మహిళా సంక్షేమం శాఖాధికారిణి కుమారి కనుమ చెప్పారు

శాసనసభ్యుడు శ్రీ కె భీమారావుతో సహా కమిటీ సభ్యులు కొండ తెగలవారి రిక్లమేషన్ ఆఫీసర్ అత్యంత శ్రద్ధ తీసుకుంటున్నందుకు హర్షం ప్రకటిస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయనకి కొన్ని సూచనలు చేశారు

ఆ తరువాత ఈ కమిటి సభ్యులు శ్రీశైలం సందర్శించడానికి వారికి కర్నూలు డి ఆర్ ఓ శ్రీ టి ఎస్ ఎస్. స్వామి స్వాగతం చెప్పారు

చిత్రం గ్రామంలో 60 వేల బడ్జెట్‌తో కట్టించే గిరిజన బాలబాలికల పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు గిరిజన విద్యార్థిని విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు.

కరీంనగర్‌జిల్లా పెద్దపల్లి వద్ద "సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ప్లాంట్‌కు కేంద్ర పరిశ్రమలు, సివిల్ సప్లయిల మంత్రి శ్రీ టి. ఏ. పాయ్ శంకుస్థాపన చేసినప్పటి ఫొటో. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ చొక్కారావులను ఫొటోలో చూడవచ్చు

కోయిల కుంట్లలో గొట్టపుబావి ఏర్పాటు: గామాగో విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు జులై 12— కోయిలకుంట్ల కాపరిత్యాగి గా. మాగో కర్నూలు జిల్లా కలెక్టరుకు శ్రీ ఎ నాగేశ్వరరావుకు తమ కొత్త పాదయాత్ర జరిపిన గుంటూరు పాలెం, మరుగుడు అంజెంబులపడిగపాడు గ్రామాలలోని పరిస్థితుల గురించి ఆయనకు వివరించారు

గుంటూపాలెం గ్రామంలోని హరిజనుల అతి పురాతన బావి పనికి రాకపోవడం వల్ల వారు తాగడానికోసం పెట్టిన ఇబ్బందులను ఆ సమస్యను శ్రీ గామాగో కలెక్టరుకు తెలియజేశారు. త్వరలో కాలాకాలో కనీసం బోరు పైపులైన మెరుగుపరచడానికి తగుచర్యలు గైకొంటానని ఆయన వివరించారు తెలుస్తున్నది

కోయిల కుంట్లలో ఒక గొట్టపు బావిని త్రవ్వించడానికి జిల్లా కలెక్టరును ఆయన కోరుతూ దానివల్ల సర్వజన ప్రజలను ఎంతో ప్రయోజనం చేకూర్చినవారు అన్నారు.

స్టేట్ బ్యాంకికి కర్నూలు జిల్లా బ్రాంచి కృషి

కేంద్ర బ్యాంకు కర్నూలు జిల్లా బ్రాంచి ఫెస్టివల్ శ్రీ ఎ దేవదాసు ఎక్కడ ప్రతినిధులతో మాట్లాడుతూ తమ సంస్థ సహకారంతో బంగారపుపేట్టాం వారికి ఋణాల రూపంలో అందజేసిన ఆర్థిక సహాయం గురించి వివరించారు

నెల్లూరుజిల్లా రోటరీ క్లబ్‌లకు కలెక్టర్ ప్రశంసలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు జులై 12— నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎ అర్జునరావు రోటరీ క్లబ్ అధ్యక్షులు మరియు సభ్యులతో నెల్లూరులో మాట్లాడుతూ కార్యక్రమాలు నిర్వహించడం వారికి ఋణాల రూపంలో అందజేసిన ఆర్థిక సహాయం గురించి వివరించారు

విజయనగరంలో మంత్రి శ్రీ భాట్టం పాదయాత్ర

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం జులై 12— రాష్ట్ర సామాజిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి పన్ను విజయనగరంలోని మురికివాడలను సందర్శించారు రోటరీ క్లబ్ వంటి స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో కొన్ని మురికివాడలలో ముప్పి పాలెట్టి పారు సౌకర్యాలను కల్పించింది.

కొన్ని ప్రాంతాలలో పనులను విద్య కేంద్రాలనుకూడా ఏర్పాటు చేశారు.

సైకిల్ రిక్షాల పంపిణీ

విశాఖపట్నం జిల్లా షెడ్యూల్ కులాల సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ సంఘారు జేసిన 34 సైకిల్ రిక్షాలను మంత్రి శ్రీరామం తొమ్మగుదివద్ద బలహీనవర్గాలకు పంపిణీ చేశారు. ఆ సంస్థ సేవేకరి సంస్థ లక్ష్యాల గురించి వివరించారు

మంత్రి శ్రీ భాట్టం ఆ తర్వాత ఇప్పు రోగుల వుమరాసాన కేంద్రాన్ని కూడా సందర్శించారు.

ఆ తర్వాత మంత్రి అలుగోలు నుమిరి కు.ఎల్ పురం కొండమెగాడ్ గ్రామాలకు చెందిన 9 మందికి 32 ఎకరాల భూమికి పట్టాలు పంపిణీ చేశారు ఆయన గ్రామాలలో జరిగిన సభలకు కానన సభ్యులు శ్రీ ఎ అప్పలనాయుడు శ్రీ పి సాంబశివ రాజులు అధ్యక్షత వహించారు

కులాంతర వివాహానికి మంత్రి హాజరు

ఆ తర్వాత మంత్రి ఇక్కడి జరిగిన ఒక కులాంతర వివాహానికి హాజరైనారు ఒక హరిజన యువతి బ్రహ్మణుడి యువకుడు వివాహం చేసుకున్నారు మంత్రితో పాటు హరిజన గిరిజన వెనుకబడిన అల్పసంఖ్యాకవర్గాల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కొల్లా అప్పలనాయుడు శ్రీగొల్లపూడి వెంకటరావు, శ్రీ ఏ సుబ్బారావులు కూడా మంత్రితో వున్నారు

సోంపేటలో వనమహోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సోంపేట జులై 12— సోంపేట మండలం 13వ వార్డు కానవసత్యం శ్రీ మజ్జి తులసి దాను ఇచ్చాపురం కానవత్యం శ్రీ ఉప్పాడి రంగబాబు చెక్కలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ పరమేశం తహసీల్దారు శ్రీ ఎస్ పంచపతిరావు స్థానిక ఎమిత్వ జానియర్ కళాశాలలో వనమహోత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు

సోంపేట వ్యవసాయాభివృద్ధి బ్యాంకు చైర్మన్ శ్రీ మజ్జి నారాయణరావు బ్యాంకి కోశాధికారి శ్రీ మందలం సత్యనారాయణ కాంగ్రెసు కమిటి అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు మాంచిని సత్యనారాయణ ఎంచిరి రామస్వామి బ్లాకు కాంగ్రెసుకమిటి కార్యదర్శి శ్రీలక్షి ధారాయణ వాణిగ్రహి మూర్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ తూలె శ్రీహరిరావు కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ డి వి ఎస్ నారాయణ మూర్తి ఇన్ చార్జి ప్రిన్సిపాల్ శ్రీ సుబ్బారావు ఉత్సవాలకు హాజరయ్యారు

మండల పంచాయతీ సమితి మాజీ అధ్యక్షులు శ్రీ మజ్జి నారాయణరావు వందన సమర్పణ చేశారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

సోంపేట లయన్స్ క్లబ్‌కు నూతనంగా ఎన్నికయిన కార్యకర్తలచే లయన్సు జిల్లా గవర్నరు లయన్ పి హెచ్. అత్యుత్తరామయ్య విన్న ప్రమాణస్వీకారం చేయించారు లయన్సు హనుమంతు సత్యనారాయణ ఆధ్యక్షులుగా లయన్ పి. దశరథి రామమూర్తి కార్యదర్శిగా లయన్ పి మల్లా వైకుంఠరావు కోశాధికారిగా ప్రమాణస్వీకారం చేశారు. గత సంవత్సరం విశిష్ట సేవలను చేసినందుకుగాను క్లబ్ మాజీ అధ్యక్షులు డాక్టర్ కె.వి రామారావు కార్యదర్శి డాక్టర్ ఆదిశేషయ్యలను అభినందించారు.

డాక్టర్ సి.వి. కృష్ణారావు అనంతపురం రాక

అనంతపురం జులై 12—వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి వి కృష్ణారావు ఇక్కడకు సమీపంలోని పెద్దపొగు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు అక్కడి అధికారులు ఆయనకు ఆ క్షేత్రం అధికారి శ్రీ కె. ఆర్. చౌదరి స్వాగతం చెప్పారు

31 వేల ఎకరాల మిగులు భూమి 477 మందికి పంపిణీ

—నెల్లూరు కలెక్టర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కావలి జులై 12—నెల్లూరు జిల్లా సమీకరణం రెండవ సమావేశం ఈనెల 10 న ఇక్కడి రాష్ట్ర మార్కెటింగ్, వేర్ హౌసింగ్ శాఖ మంత్రి శ్రీ పి మహేంద్ర నాథ్ అధ్యక్షతన జరిగింది

సమావేశంలో మంత్రి శ్రీ మహేంద్ర నాథ్ మాట్లాడుతూ 20 అంశాల ఆర్థిక కార్యక్రమంక్రింద జరిగినకృషి పాదించిన ఫలితాలు గురించి జిల్లా రివ్యూ కమిటి సమీక్షించవలసివున్నదని అన్నారు కొన్నిరకాలా లలో సాధించిన ప్రగతి ఫలితాలు సమసమాజాలేదట్టు వున్నాయని మిగతా రంగాలలో ఇంకా అభివృద్ధిని సాధించవలసివున్నదని అన్నారు

సమావేశంలో రాష్ట్ర ఇరిగేషను శాఖ మంత్రి శ్రీ అనం వెంకటరెడ్డి కూడా పాల్గొన్నారు

నెల్లూరు కలెక్టరు శ్రీ ఏ అర్జునరావు ప్రసంగిస్తూ జిల్లాలో జీవితాలను పట్టుపుల దరిన తగ్గించడంకు భర్యత్నం గైకొన్నట్లు కమిటీ సభ్యులకు తెలిపారు.

దుర్భల వరాంబాలకి కావలసిన జీవిత వనరు పట్టుపుల నష్టయికి ఒక సమగ్ర నవ కార్పొ రూపొందించాలని కానన సభ్యుడు శ్రీ ఎం. నానాదాస్ చెప్పారు వచ్చేనెలలో గూడూరులో జరిగే జిల్లా రివ్యూకమిటి సమావేశానికి అంద యడానికి వీలుగా దీనికి సంబంధించిన వివరాలను సిద్ధం చేయవలసిందని మంత్రి మహేంద్రనాథ్ సూచించారు

కలెక్టర్ శ్రీ అర్జునరావు జిల్లాలో భూసంస్కరణల అమలు గురించి వివరించి భూసంస్కరణలకట్టంలోని స్వాధీనం అయిన మొత్తం మిగులుభూములలో 28 050 ఎకరాల మెట్ట 2 450 ఎకరాల మాగాణి వున్నదని. వాటిలో 118 ఎకరాల మాగాణి 4 161 ఎకరాల మెట్ట షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలకు చెందిన 477 మందికి పంపిణీచేసినట్లు తెలిపారు

నెల్లూరు జిల్లాలో వెట్టిచాకిరి నిర్మూలన అమలులో వుంటే పూర్తిగా సమసి పోతేదుకు వీలుగా దానిపై కార్మిక శాఖ గట్టి నిఘా వుంచాలని ఒకసభ్యుడు సూచించారు

ఇ డి ఓ ద్వారా గ్రామంలో వెట్టి చాకిరి చేసే కూలీలు వుండే వారి వివరాలను తయారు చేయాలని సమావేశంలో మాట్లాడారు

జిల్లాలో 20 అంశాల ఆర్థిక కార్యక్రమం కింద వివిధ రంగాలలో జరిగిన కృషి పాదించిన అభివృద్ధి ఫలితాల గురించి సమావేశం సభ్యులు చర్చించారు

పేనేజిమెంటులోనూ, అ ప్రెంటిస్‌షిప్ సభలలో కార్మికులు పాల్గొనడం గురించి మంత్రి శ్రీ మహేంద్రనాథ్ వివరించారు.

సమావేశ ఉద్దేశాలలో పాల్గొన్న పి చెంచుకామయ్య, జి కొండయ్య నాయుడు, పి రామకృష్ణారెడ్డి (కానన సభ్యులు) స్వరి పేనయ్య పాల్గొన్నారు

కొత్త మంత్రి శ్రీ మహేంద్రనాథ్ దుర్భలవర్గాలవారు తమకు పనిచేయడానికి పట్టాలు ఏర్పాటు చేయాలని స్వీకరించి తోడ సమస్యలు ఇస్తాందని అన్నిటిని జిల్లాలోని అధికారులు పరిశీలిస్తామని హామీఇచ్చారు 20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద పథకాలవారి అభ్యున్నతికి ఉద్దేశించబడినదని అన్నారు

అంతకు ముందు మంత్రి శ్రీ మహేంద్రనాథ్‌కు కలెక్టరు ఇంగ్లీషు అధికారులు అనధికారులు మనస్వాగతం ఇచ్చారు

మంత్రికి స్వాగతం ఇచ్చిన ప్రముఖులలో ఆర్ డి ఓ శ్రీ పి ప్రకాశ్ కిష్ణ తహసీల్దారు శ్రీ పి కృష్ణమూర్తి టి.డి ఓ శ్రీ ఎం యానాది కానవసత్యులు శ్రీ జి కొండయనాయుడు సమితుల మాజీ అధ్యక్షులు శ్రీయుతులు కె యానాదిరెడ్డి పి అయ్యపరెడ్డి మాజీ కాంగ్రెస్ జిల్లా కానన కార్యదర్శి శ్రీ జి వెంకటేశ్వర్లు ఉన్నారు

హిందూపురం

అనంతపురం జిల్లా హిందూపురం తాలూకా ఆర్యవైశ్య మహాసభ శ్రీ వానపల్లి ధర్మకాంతి ఇటీవల పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంటు శ్రీ ఎం వి. వి పురం అధ్యక్షతన జరిగినది శ్రీ జాబూరి వేమయ్య మహాసభను ప్రారంభించారు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కానమండలి సత్యము శ్రీ కె రోశయ్య ప్రధాన ఉపన్యాసకులుగా పాల్గొన్నారు. ఎం. ఎల్. ఎ శ్రీ కొప్పురావు సుబ్బారావు గుడిపాడి పురవాసుల సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ ఎం వి ప్రభాకర్ సంఘం కానమండలి మాజీ సభ్యులు శ్రీ ఎం సుబ్బయ్య. "ఆర్యవైశ్య ప్రబోధిని" పత్రిక సంపాదకులు శ్రీ వి లక్ష్మీకాంతంశెట్టి ప్రసంగించారు.

విశాఖపట్నంలో మోసగాని అరెస్టు

విశాఖపట్నం జులై 12—సెంట్రల్ ఎర్నింగ్ కమిటి పేరుగల ఒక బోగస్ సంస్థకి ఎర్నింగ్ ఆఫీసరుగా వ్యవహరిస్తున్న జి ఎన్ మూర్తి అను వానిని పోలీసులు అరెస్టుచేసి వానివద్ద నుంచి వాడుగు డాన్లు మరియార్డరు రసీదులు ఇతర అభ్యంతరమైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు

తను ఒక ఆఫీసర్‌నని చెప్పుకొంటున్న మూర్తి దేశంలోని వివిధ ప్రాంతాలలోని 60 ప్రముఖ వ్యాపార సంస్థలకు ఉత్తరాలు వ్రాశాడని, వాటిలో ఆ సంస్థలను తన సెంట్రల్ ఎర్నింగ్ కమిటిలో సభ్యులుగా చేరాలని అందుకు రిజిస్ట్రేషన్ చార్జీకింద వంద రూపాయలు చెల్లించాలని కోరాడని పోలీసు అధికారులు తెలిపారు

తన కమిటిలో, ఈ విధంగా సభ్యత్వం పొందిన వ్యాపార సంస్థలకు వాటికి అవసరమయ్యే కొన్ని వస్తువులను సక్రమంగా సప్లై చేయగలనని హామీ యిచ్చి పట్టు పేర్కొన్నాడు

ఇక్కడి జాతీ హెచ్‌పీడ్ వెల్ఫేర్ సంస్థనుంచి అందిన ఒక ఫిర్యాదును పునస్కరించుకొని పోలీసులు ఈ విషయం గురించి దర్యాప్తు ప్రారంభించారు జి ఎన్. మూర్తి ఏ హెచ్ పి ఏ సంస్థకుకూడా ఒక ఉత్తరం వ్రాసిపట్టు తెలుస్తున్నది

విశాఖపట్నం రోటరి క్లబ్

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం. జులై 12— స్థానిక రోటరి క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ ఎన్ ఎస్ రాంబాబు మొన్న జరిగిన కమిటీ సమావేశంలో పదవీ స్వీకారం చేశారు

ఆయనతోపాటు ఉపాధ్యక్షులుగా శ్రీ పి ఎల్ మిత్తల్ కార్యదర్శిగా శ్రీ ఎ హెచ్ ఎస్. వెంకటరావు కోశాధికారిగా శ్రీ ఎస్. రాధాకృష్ణ. బైరెక్టర్లుగా శ్రీయుతులు వంతాడి కృష్ణకుమార్ పి కృష్ణకుమార్ వి శేషారామయ్య బి. ఎస్ కె పేట బి రేవీంద్రనాథ్ పదవీ స్వీకారం చేశారు

రోటరి డిస్ట్రిక్టు మాజీ గవర్నరు శ్రీ కె ఎస్ దత్ ఈ నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు

రోటరి డిస్ట్రిక్టు మాజీగవర్నర్లు సర్వశ్రీ కె ఎస్ దత్ ఏ హనుమంతరావు బి ఎస్ కె ఆర్య వి ఉమామహేశ్వరరావు నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ మాట్లాడారు

సభలో పెద్దగుడు అధిక ఉపాధ్యాయులు సత్కరించారు వారు: సర్వశ్రీ ఎస్. పద్మనాభశాస్త్రి రాదకొండ అప్పల నరసింహమూర్తి శ్రీ మంతా సూర్యనారాయణ. స్పిన్నర్ రిజిస్ట్రార్ వారిని శ్రీ ఆకెళ్ళపాటి సరితయం చేశారు

సమావేశానికి ప్రెసిడెంటు శ్రీ కె రామచంద్రరావు అధ్యక్షత వహించారు కార్యదర్శి శ్రీ కృష్ణకుమార్ నివేదికనుదదివారు

పెట్లూరిపాలెం దత్తత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట జులై 12— మద్రాస్ పెర్టిలైజర్స్‌వారు రైతు సహాయక గ్రామ ఎత్తం క్రింద ఇక్కడికి అయిదుమైళ్ళలోని పెట్లూరివారిపాలెంగ్రామాన్ని దత్తతచేసుకున్నారు ఈ ఎత్తకానికి ఇటీవల గుంటూరు వ్యవసాయశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ జియాలాల ప్రారంభోత్సవం చేశారు తరువాత నరసరావుపేట బి డి ఓ శ్రీ అర్జునరావు అధ్యక్షత వహించారు

షావాలెస్ కంపెనీ ప్రతినిధి పేటిఎం సహమ్మద్ జిలాని భాషా ఫ్యాక్టరీ వారు సుద్రాస్ ఫెర్టిలైజర్స్ కంపెనీ ఆఫ్ సెంట్ పరిమా మేనేజరు శ్రీ వై బాలాజీ రైతు సహాయక గ్రామ ఎత్తకం కింద, తాము అమలు పరచదలచిన కార్యక్రమాలను అందువలన కలిగే ఫలితాలను వివరించారు

శ్రీయుతులు రామచంద్రరావు రామిరెడ్డి గన్నమనేని లింగయ్యచౌదరి, గొట్టిపాడి సీతారామయ్య ఎం ఎ కంపెనీ వారి కృషికి అభినందించారు శ్రీ కె గిరిధరరావు వందన సమర్పణతో సభ ముగిసినది.

కావలి తాలూకాలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు జులై 12— రాష్ట్ర మార్కెటింగ్ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి మహేంద్రనాథ్ కావలి తాలూకాలోని మాయమూరు గ్రామంగా వున్న కొమి గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ప్రారంభోత్సవం చేశారు

ఈ కార్యక్రమానికి మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ అనం వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు మంత్రి శ్రీ మహేంద్రనాథ్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ ఏ అర్జునరావు కొమి గ్రామంలోని హరిజనుల బ్రతికోసం చేసిన కృషిని, పాదించిన అహర్నిశ్రమలను అభినందించారు

26 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని నిజాయితీతో అమలుపరచవలసిందని అధికారులకు విజ్ఞప్తిచేశారు.

వరకాడ్యక్షులు మంత్రి అనం శ్రీ వెంకట రెడ్డి ప్రసంగిస్తూ శ్రీ కె విజయ పాల రెడ్డి గాంధేయమార్గంలో తన 247 ఎకరాల మిగులు భూమిని సమాజహితం చేసినందుకు హర్షం ప్రకటిస్తూ అనుభవిస్తున్న పరిశ్రమలు అభివృద్ధి కోసం కృషిచేస్తున్న నెల్లూరు కలెక్టరు శ్రీ అర్జునరావును అభినందించారు

తరువాత చోడవరంలో జరిగిన సభలో శ్రీ జి కొండయ్య నాయుడు (ఎం ఎల్ ఎ) అధ్యక్షత వహించారు సభలో రాష్ట్ర మంత్రులు శ్రీ పి మహేంద్రనాథ్ శ్రీ అనం వెంకటరెడ్డి మాట్లాడారు.

మంత్రి శ్రీ అనం వెంకటరెడ్డి తమకు గ్రామ ప్రజలు సమర్పించిన విజ్ఞాపన పత్రాలను పరిశీలిస్తూ గ్రామం లోని మెనర్ ఇరిగేషన్ పనులు గురించి దర్యాప్తు జరిపిస్తానని హామీ ఇచ్చారు

ఎలమంచిలి సమితి పరిధిలోని దూర ప్రాంతాల రోడ్లను జిల్లా పరిషత్తు స్వాధీనం చేసుకొంటుందని కావలి-కొండాపురం రోడ్డు పరిషత్తు ఆధీనంలోకి తీసుకుంటు రూపొందిస్తామని హామీ ఇచ్చారు

మంత్రి శ్రీ మహేంద్రనాథ్ ప్రసంగిస్తూ రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం గైకొంటున్న కార్యక్రమాల గురించి వివరించారు

మరుపూరు ఉమ్మడివ్యవసాయ క్షేత్రం సహకార సంస్థ

మరుపూరు ఉమ్మడి వ్యవసాయ క్షేత్రం సహకార సంఘానికి రాష్ట్ర మంత్రి శ్రీ పి మహేంద్రనాథ్ మొన్న ప్రాంతంలో ఒక వందిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించిన 20 అంశాల ఆర్థికకార్యక్రమ లక్ష్యాలు, ఆశయాలను గురించివివరించారు.

నరకు నెల్లూరు జిలాకలెక్టరు శ్రీ అర్జునరావు అధ్యక్షత వహించగా జిలాలో ఏ ఉమ్మడి వ్యవసాయ క్షేత్ర సహకార సంఘాల నిర్వహణ గురించి వివరించారు.

నరకు నెల్లూరు రైతులు అభివృద్ధి ఏజెన్సీ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ సోమేశ్వరశర్మ మాట్లాడుతూ ఈ జిల్లాలో ఎస్ ఎల్. డి ఏ కింద 122 ఉమ్మడి వ్యవసాయ క్షేత్ర సహకార సంఘాలు ఏర్పాటుచేసి పట్టు తెలిపారు

కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ అనం రత్నవర్మరెడ్డి జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి అధ్యక్షులు శ్రీ కె ఏనుమాలరెడ్డి కూడా మాట్లాడారు. గ్రామ సర్పంచ్ శ్రీ గోపాలరెడ్డి వందన సమర్పణ చేశారు

మిర్యాలగూడ లయన్స్ క్లబ్

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మిర్యాలగూడ జులై 12— ఇటీవల పట్టణంలోని మిర్యాలగూడ లయన్స్ క్లబ్ సమావేశం ప్రెసిడెంటు దాక్టరు వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది తోట-I. రీజియన్-V చైర్మన్ శ్రీ డి ఎ నరసింహారావు ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు : శ్రీ బిల్లంచెర్ల అనంతరాములు కార్యదర్శి : శ్రీ కొండలరెడ్డి, కోశాధికారి : శ్రీ గుంటూరు కనకయ్య టయిల్ ట్విస్టర్. శ్రీ యోగానంద్ ఆఫీస్ ఇన్‌చార్జి : శ్రీ ఎ అవార్డవారి సభ్యులు శ్రీ పి. రవికుమార్ గంగోజు లక్ష్మణరావు, టి. నాగభూషణం ఉపాధ్యక్షులు జి కరుణశ్రీ లక్ష్మి కరణం బాబు డాక్టరు వి శ్రీరాములు శ్రీ జి విజయరెడ్డి శ్రీ జి. సత్యనారాయణ-కార్యవర్గం సభ్యులు.

పేద కుటుంబాలలో ప్రతిభావంతులుగా ఉత్తీర్ణులయిన 20 మంది విద్యార్థులకు పుస్తకాలను ఇంటర్ ప్రథమ, ద్వితీయలో ప్యాకేజియన పేద విద్యార్థి ఇంజనీరింగ్ చదవడానికి కొరకు క్లబ్బు తరిపున నాలుగు వందల నగదును జమాకలిగించారు మరికొందరు క్రమంగుల 1 400 రూపాయలను అతని చదువుకు విరాళంగా ప్రకటించారు

పుస్తకాల పంపిణీ

మిర్యాలగూడ జులై 12— ఏడు, తరగతి, ఇంటర్ చదువుతున్న 44 మంది విద్యార్థులకు స్థానికి అర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యాన పుస్తకాల పంపిణీ జరిగింది వర్తక సంఘ భవనంలో జరిగిన ఈ సమావేశానికి శ్రీ పోదేళ్ళ విశ్వనాథం అధ్యక్షత వహించారు

యువజన సంఘం అధ్యక్షులు శ్రీ ఓరుగంటి నివేదికను సమర్పించారు. ఎందాయతి సర్పంచ్ శ్రీ గంగాధర్ వర్తక సంఘం అధ్యక్షులు శ్రీ గుంటూరు వెంకయ్య ప్రసంగించారు.

స్టేట్ బ్యాంకి ఆర్థిక సహాయంతో ప్రైవ్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించిన వైశ్య యువకులు శ్రీ పాదెల్లి రమేష్ వంగరు విద్యార్థులకు ఉచితంగా టెప్, షార్ట్‌హ్యాండ్ నేర్పుతారని. స్థానిక బస్ స్టాండు శ్రీ చెరువు అనంతరాములు ఒకటి, రెండు తరగతుల పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను సరఫరా చేయగలమని ప్రకటించారు సంఘం కార్యదర్శి శ్రీ అకారపు శివకుమార్ విజ్ఞప్తి చేసినట్లు అధ్యక్షులు శ్రీ పి ఎస్ ఎస్ ఎల్ ఎన్ ఎల్ ఎన్ ఎల్ ఎన

రావూరు తాలూకా గ్రామంలో కలరా : నలుగురి మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు జులై 12 రావూరు తాలూకా గుండివోలు గ్రామంలో మొన్నటినుంచి కలరా వ్యాధి వ్యాపించియున్నది

ఆ గ్రామంలో కలరాబారినపడి 4 మందిలో 8-14 సం॥ వయస్కుల మధ్య వయసు గల నలుగురు పిల్లలు వ్యాధిచేత మృతిచెందారు.

గ్రామంలోని పరిస్థితిని అదుపులోకి తీసుకొనిరావడానికి వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగులు విరివిగా కృషిచేస్తున్నారు వారు గ్రామంలోని ప్రజలకు కలరా టీకాలు వేయడం నీటిలో క్లోరిన్ కలిపిందడం మొదలైన జాగ్రత్తలు తీసుకొంటున్నారు

అవనిగడ్డలోని మందులషాపు యజమానికి జరిమానా

హైదరాబాద్ జులై 13— అవనిగడ్డలోని జనతా మెడికల్ స్టోర్సు యజమాని పి జనార్దనరావు మందులను అధిక ధరలకు అమ్మినందుకుగాను జడిషియల్ మెజిస్ట్రేట్ 200 రూపాయల జరిమానా విధించారు.

శ్రీ వాత్సల్య
యద్దనపూడి సులోచనారాణి
"ఓ ప్రమదా! నీ పెదవులు ఆనేవాడు ఎక్కడ ఉన్నాడో ఆ పెద్దమనిషి అదృష్టానికి నన్నటి!
ఆనందం చుట్టం తెలుపుతి ఆప్తమిత్రుడు నేనే!
ఆనందపు కాలువల్లో నన్నలలా వుండే నాకు శుభాకాంక్షలు!
ఆ పెద్దమనిషి తరుణము నాకోసం విషపూరితం చేస్తుంటాడు
ఒకప్పుడు అయ్యాబు అనుమానము అన్నపక్షిని అక్షరాలు
చెప్పి చక్కని అక్షరం అక్షరాలతో తో చెప్పుకుని
శాలువాపుకుడు ఆపక మధనను పిలవాడుంది?
ఆనందం పుస్తకం కంటగానే మారుతుంది!
అక్షరాలు ఆరాధనకన్నా మాటకు స్వేచ్ఛగా చోటు చేసుకుంటుంది.
ఆపక మధనలోనుంచి పెదవులు పాలిపోయి, పెదవులు తిప్పు
పోతుంది జరగకుండ"
ఇది ఒక పాట్టు కథ!
కొత్త! పెద్దవాళ్ల స్వార్థచింతనలకి నిత్యమగా బలయిన.
అనేక మంచిలమంది బాలలకథ!
త్వరలో మీ అభిమాన రచయిత్రి
మహాక్రొత్త నీరియల్
ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రికలో
చదవండి!

ఆకాశవాణి

బుధవారం జులై 14

విజయవాడ

ఉ॥ 7-45 ఒక్కొక్క మెట్టు వచనం: సి. రామమోహనరావు పాట నాటిక — సుకుమ. వెల్లూరుజిల్లా త్రగతి-రూపకం 8-30 ఏలూరు వర్తమానాయణం: గానం, సా॥ 6-40 అత్యయిక పరిస్థితిపై కవిత. శ్రీ వేంకటకృష్ణమాచార్య 7-15 ప్రత్తి సాగు 2 వ భాగం విర్వహణ: ఎమ్. వి. పట్టాభిరావు 8-15 రంగ దయచేయండి- నాటకం శకవ, అవధిమ్ము

హైదరాబాద్-ఎ

ఉ॥ 8-30 డి వరోల్ గానం మ॥ 1-30 నేటి పరిస్థితుల్లో మా ఉద్యోగాలు దొంతాలేగం సా॥ 8-00 మీరుకోరిన పాటలు 9-45 విజ్ఞాన, సాంకేతికశాస్త్రాలు ఎక్రికా కార్యక్రమం

హైదరాబాద్-బి

మ॥ 2 50 షేక్‌దావూద్: జర్నా యువ వాణి: ఉ॥ 7-20 విశ్వ విద్యాలయం విద్యార్థులకు 7-40 స్వాతంత్ర్యం- పెక్రెట్ ఆర్ మనోహరి అదనపు రూమాల సాగు తూనకం సా॥ 8-10 ఆర్ పద్మగానం 8-25 ఆంగ్రంలో కార్యక్రమం.

విశాఖపట్టణం

మ॥ 1-05 లాల్‌గుడి జి జయరామన్ వయోలిన్, సా॥ 5-45 ఓలేటి వెంకటేశ్వరు: గానం

కడప

ఉ॥ 6-40 సుబ్రహ్మణ్యాలు; ఎమ్ సర్వితా కాలు. 7-30 ఎం ఎల్ వసంతకుమారి: గానం 8-30 విశ్రమంతరి మ॥ 1-00 జగన్ మోహనమ్మ: గానం తమలాకైలాస పాటలు: గానం సా॥ 8-00 అలరిచు ది. 8-30 కవితాపైంయంతి-జాకరు జి భాస యూత్రి ఎలి. శాశాయణ

తిరుపతి సమీపంలో 3.2 టన్నుల రక్త చందనం స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, జులై 12— ఇక్కడికి 30 కిలోమీటర్ల దూరంలోవున్న మామండూరు అటవీ పారెస్ట్‌లో 32 వేల రూపాయల విలువగల 3.2 టన్నుల బరువైన రక్తచందనం దుంగలను ఫ్లైయింగ్ స్క్వాడ్ పారెస్ట్ రేంజి ఆఫీసర్ శ్రీ వి. కాళకేశవులు స్వాధీనం చేసుకున్నారు

పిలిపి అడ్రసు-గా రవాణాచేసే నిమిత్తం సిద్ధపరిచి దాచి వుంచగా అయిన కర్ర దొరికింది

ఢిల్లీ ఫుట్‌బాల్ జట్టుపై ఇండియా ఎలెవెన్ గెలుపు

న్యూఢిల్లీ జులై 12— కాబూల్‌లో నిర్వహించడానికి పోటీలు ఇండియన్ ఫుట్‌బాల్ ఎలెవెన్ ఢిల్లీ జట్టును 3 1 స్కోరుతో ఓడించింది

నిన్న ఇక్కడ జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ఇండియన్ ఎలెవెన్ జట్టు మూడుగోల్సు చేయగా దిల్లీ జట్టు ఒక గోలు చేసింది

హెూల్డింగ్ బౌలింగ్ పట్ల కెప్టెన్ గ్రేగ్ ఆగ్రహం

మాంచెస్టర్ జులై 12— ఇక్కడ జరుగుతున్న మూడవ క్రికెట్ టెస్టుపోటీలో వెస్టిండీస్ ఫాస్ట్‌బౌలర్ మైకేల్ హోల్డింగ్ బౌలింగుపట్ల ఇంగ్లండు జట్టు కెప్టెన్ టోనీ గ్రేగ్ తీవ్రమైన ఆగ్రహం వ్యక్తంచేశారు

మైకేల్ హోల్డింగు బంతిపట్ల అనవిధంగా వేస్తున్నప్పటికి అయిన ఆరోపించారు

కిట్టోపోటీకి విన్న విరామం ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ ఎడ్రిచ్. లెయిన్ క్రోపలకు మూడవ రోజు ఆట ముగిసే దశలో హోల్డింగ్ చేసిన బౌలింగ్ ఏమీ తృప్తి కరంగా లేదని గ్రేగ్ అన్నాడు

"అంపైరు తిమర్శించ తంతలేదు అయితే బౌలర్ వేసిన షార్ట్‌పిచ్ బాల్స్ తిరు మాత్రం మాకు ఆందోళన కలిగిస్తున్నాయి.

"వరుసగా వాలుగు బంతులు రెండు ఓవర్లలో వేసిన సందర్భాలు కూడా వున్నాయి హోల్డింగ్ ఒక్కొకటుగు కూడ ఇవ్వాలండా ఏమీ ఓవర్లు వేశాడు అయితే బ్యాట్స్‌మెన్ బాల్ డెయిలని అనుకోకపోతే తప్పు అనక కొట్టతగిన బాల్స్ చాలా తక్కువ గానే వున్నాయి

అంపైర్ బిల్ ఎలే హెచ్చరించిన తరువాతనే బంతుల్ వరుసగా తగ్గించాడని గ్రేగ్ పేర్కొన్నారు

నెహ్రూ గోల్డ్‌కప్ బాస్కెట్ బాల్ పోటీ

బెల్వారా జులై 12 — నిన్న ఇక్కడ జరిగిన నెహ్రూ గోల్డ్‌కప్ బాస్కెట్‌బాల్ పోటీలో లక్నమ రైల్వే జట్టు 101-65 స్కోరుతో బ్లూ జట్టును ఓడించి కప్పు సంపాదించుకొన్నది

లక్నమ రైల్వే 101 పాయింటు తెచ్చుకోగా బ్లూ జట్టు 65 పాయింట్లే తెచ్చింది

ఇంటర్ రైల్వే బాల్ బ్యాడ్‌మింటన్ పోటీలు

అగర్తలా జులై 12— ఇక్కడ జరుగుతున్న ఇంటర్ రైల్వే ఇనుమలు బాల్ బ్యాడ్‌మింటన్ పోటీలో అగ్నేయ రైల్వే జాంపియన్‌షిప్ నిలబెట్టుకొన్నది

సెంట్రల్ రైల్వేపై ఓడించి ఈ విజయం సాధించింది. సెంట్రల్ రైల్వే ఒక మ్యాచ్ గెలవగా ఆగ్నేయ రైల్వే మూడు మ్యాచెస్‌లో విజయం సాధించింది

విజయవాడలో "ఆంధ్రశ్రీ" పోటీలు

ఆగస్టు 15 న నిర్వహణ

విజయవాడ జులై 12 — 1976-77వ సంవత్సరానికి "ఆంధ్రశ్రీ" "జూనియర్ ఆంధ్రశ్రీ" పోటీలు ఎన్నో తేదీ 15వ తేదీన విజయవాడలో జరుగుతాయి

పూర్వపు ఆంధ్ర రాష్ట్రంలోని 12 జిల్లాలకు చెందినవారు ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులు

పోటీలలో అత్యుత్తమంగా ఎన్నికైనవారు జాతీయ స్థాయిలో జరిగే "భారతశ్రీ" "జూనియర్ భారతశ్రీ" పోటీలలో ఆంధ్ర ప్రతినిధులుగా పాల్గొంటారు

తిరుమల కళ్యాణకట్టలో మిరాసీదారు పద్ధతి రద్దు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి జులై 12—వంశపారంపర్యమైన తిరుమలలో తమ్ముడు శ్రీ వెంకటేశ్వరస్వామికి తలనీలాలు సమర్పించే కళ్యాణకట్టలో ఇంతవరకు మిరాసీదారులైన క్షౌరకులు వసూలుచేసిన ఇందులో ఎత్తే ఆదాయంలో దినస్థానానికి వాటావుండేది

యాత్రికులు తలనీలాలు సమర్పించేటప్పుడు సమయంలో అక్కడి క్షౌరకులు వారివద్ద నక్రమంగా ప్రతి పడుతున్నారని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ నాగోపాలరాజు గమనించారు

ఈ పరిస్థితులను మెరుగుపరచాలన్న ఉద్దేశ్యంతో ఆయన మిరాసీదారు పద్ధతిని రద్దుచేసి, ఒక్కొక్కరికి మూడు వందల యాభయాయి నెలసరి వేతనం పై 880 మంది క్షౌరకులను కళ్యాణకట్టలో నియమించారు

కార్యనిర్వాహక ప్రవర్తన వల్ల ముఖ్యంగా యాత్రికుల నుంచి అసంతృప్తి కలిగి కారణంగా దాదాపు 200 మంది క్షౌరకులను వసూలు చేశారు

అసంతృప్తి తలనీలాలు సమర్పించేటప్పుడు చిల్లింపవద్దని దేవస్థానం అధికారులు యాత్రికులకు విజ్ఞప్తి చేశారు.

తిరుపతి వార్తలు

వేంకటేశ్వరుడు, అంగారకుడు ధరలు

మద్రాసు జులై 12—

బంగారం స్టాండర్డ్	534-00
పెండి (పది గ్రాములు)	1420-00
గ్రాము	14-30

ధాన్యం

విజయవాడ జులై 12—

సుమారి	క్వింటాల్	110-0	
అక్కుబ్బు		100-00	
మసూరి బియ్యం		176-00	
అక్కుబ్బు		175-00	

బెల్లం

ఆవకాయబెల్లం	ఒక్క వరకు	81 50
మూడవ రకం		95 00

అపరాలు

విజయవాడ జులై 12—

పెసలు	క్వింటాల్	165-00
మినుములు		270-00
పెసలు		170-00
పెసగులు		—
తవియాలు		560-00

వేరుశనగకాయ

విజయవాడ	క్వింటాల్	240 00
నంద్యాల		250-00





హీరో ప్రత్యేకతను, దానిలోని రకరకాల నమూనాలు, రంగులు, కొలతలే నిరూపించాయి.

దాని గుణం, ధరల కారణంగా ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా పేరు సంపాదించింది.

హీరో

ఇదివర కెన్నడూ లేనంత మెరుగ్గా

ప్రతివారి తాహతుకు తగినట్లుగా, ప్రతివారికి సరిపడే విధంగా హీరో అనేక రకాలలో, స్థాయిలలో తయారవుతోంది. సైకిలు త్రొక్కే ప్రతివారు ఉత్సాహంగా హీరోను త్రొక్కుతారు. ఎందుకంటే—ప్రతి ఒక్కరికి హీరో ఉంది కాబట్టి— విద్యార్థి మొదలుకొని కృషికుడు వరకు, ఉద్యోగి మొదలుకొని వి.ఐ.పి. వరకు. హెట్-ట్రీట్‌మెంట్ సులువులతో అధునాతనమైన ఆటోమెటిక్ ఎలక్ట్రోప్లేటింగ్ యంత్రాలు, ఎలక్ట్రోస్టాటిక్ స్ప్రే పెయింటింగ్ యంత్రాలు, ప్రత్యేకమైన మెరుగైన నగిషీలు, ప్రతి హీరో సైకిలుకు పటిష్టత చేకూర్చాయి. పనితనంలోను, గుణంలోను అత్యధికంగా ఇప్పుడు దీనికున్న అంతర్జాతీయ స్థాయిని ఇవి ధృవపరుస్తాయి. హీరో—సైకిలు త్రొక్కడం జీవితానికి ఆహ్లాదకరం.

హీరో రాయల్
నలుపు రంగు

హీరో వి.ఐ.పి.
బహు ఉజ్వల రంగులలో

హీరో క్వీన్ (అడవారికి)
నలుపు రంగు

45/50 సెం.మీ. హీరో జూనియర్ (పిల్లవాడు)
బహు ఉజ్వల రంగులలో

45/50 సెం.మీ. హీరో జూనియర్ (అడపిల్ల)
బహు ఉజ్వల రంగులలో

స్థానిక పన్నులు, పిట్టింగ్ చార్జీలు అదనం ● సీటు, ½ వైపు కవర్, డబ్లిట్ రోడస్టర్ టైరు, ట్యూబులతో సహా

దేశం యొక్క సైకిళ్లు, విడి భాగాల అతి పెద్ద ఎగుమతిదారులు

హీరో సైకిల్స్ లిమిటెడ్ లూధియానా

కాంటిన్ స్టోర్స్ డిపార్ట్‌మెంట్ (ఇండియా) ద్వారా ఇప్పుడు రక్షక దళాలకు సమకూరుస్తున్నారు.

NP-HC 138

Printed and Published by K. Ch. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao. Resident Editor Mandaru Ramamohana Rao.